ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 24 మే 2026
సంపుటి: 28 సంచిక: 56
Sunday 24 May 2026
Vol.No 28 Issue No .56
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## యాదగిరిగుట్టలో సిఎం పర్యటన

- వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,
- రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ



యాదగిరిగుట్ట,మే23 : యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 మిగతా2లో..

## తెలంగాణ ఎండల తీవ్రతపై
# ప్రభుత్వం అలర్ట్

- వడదెబ్బకు 16 మంది మృతి చెందినట్లు గుర్తింపు
- మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పన పరిహారం
- పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటీ సమీక్ష

**రెండోవిడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు**
- ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పన మంజూరు
- పాత ఇందిరమ్మ ఇళ్ల పూర్తికి నిధులు కేటాయింపు
- జూన్ 1న కొరారి గ్రామంలో ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం
- కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మే23 :రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్‌పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మిగతా2లో..

## బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు..

**ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు**

**హరీష్ వ్యాఖ్యలపై పొంగులేటి కౌంటర్**

హైదరాబాద్,మే23 : బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. లాగే మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పొంగులేటి పోస్టు పెట్టారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు అంటూ కౌంటర్ ఇచ్చారు.

## గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

- జూనియర్ కాలేజీల్లో మద్యాహ్న భోజనం,
- గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం
- కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టులు మంజూరు,
- తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం




హైదరాబాద్,మే24 : వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మిగతా2లో..

## హరీష్ రావువి పగటి కలలు

- అధికారంలోకి రావడం కల్ల
- ఫ్యూచర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన
- అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మే24 : ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. మిగతా2లో..

## ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలి

- దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు
- ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మే24 :దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. మిగతా2లో..

## దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

- చిన్నారుల అంతర్థానంపై సుప్రీంకోర్టు ఆందోళన,
- కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి
- అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం



న్యూఢిల్లీ,మే24 : దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర మిగతా2లో..

## ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- ఆరోగ్యమే మనకు అసలు సిసిలు సంపద
- యోగా, ధ్యానం, ప్రాణాయామం జీవితంలో భాగం కావాలి
- ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని
- కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు

**గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా**
- రప్పారప్పా అంటే తోక కట్ చేస్తాం
- వైసిపికి సిఎం చంద్రబాబు హెచ్చరిక



చిత్తూరు,మే24 : ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సిఎం మిగతా2లో..

## భద్రత, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం

- అమెరికాకు భారత్ కీలక భాగస్వామి
- ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు మిగతా2లో..



## ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

*జీవితాంతం గుర్తిండి పోయే మధుర క్షణం అంటూ పోస్ట్*



మిగతా2లో..

## మాసాబ్ ట్యాంక్‌లో దారుణ ఘటన

- న్యాయవాదిని కారుతో ఢీకొట్టి చంపిన దుండుగుల
- కారు నంబర్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు మిగతా2లో..



## పవన్‌తో పోలవరం ఎమ్మెల్యే భేటీ

- నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ
- అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని సూచన



అమరావతి,మే23 :ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం పరిధికి సంబంధించి పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ మిగతా2లో..

## పర్సంటేజీ అయితనే సినిమా ఆడుద్ది

- పెద్ది సినిమా నుంచే మొదలు పెడదాం,
- రెంటల్ సిస్టమ్ కాలం చెల్లిన విధానం
- తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్



హైదరాబాద్,మే24 : తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పెద్ది సినిమా విడుదల చేయాలంటే తమకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమా అయినా పర్సంటేజ్ కావాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. శనివారం తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ.. 'తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కమిటీతో రెండు, మూడు సార్లు చర్చలు జరిగాయి. హరిహర వీరమల్లు రిలీజ్ సమయంలో.. రెండు మిగతా2లో..

## సెంట్రింగ్ కార్మకుల సమ్మెకు మద్దతు

- వారి సమస్యలు పరిష్కరించాలన్న కవిత



హైదరాబాద్,మే23 : సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మిగతా2లో..

## పవన్‌తో పోలవరం ఎమ్మెల్యే భేటీ

వివరణ అడిగినట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత విషయాలను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని చక్కదిద్దుకోనేందుకు కొంత గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా.. నాలుగు వారాల్లోగా చక్కదిద్దుకోవాలని పవన్ సూచించినట్లు సమాచారం. పోలవరం నియోజకవర్గంలో పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.147 కోట్లు కేటాయించారు. ఆ పనుల పురోగతిపైనా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. పనుల సకాలంలో వేగంగా పూర్తి చేయకపోవడంపై పవన్ ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తానని, వ్యక్తిగత వ్యవహారాలు చక్కదిద్దుకోవాలని సూచించినట్లు సమాచారం.

## పర్సంటేజ్ అయితేనే సినిమా ఆడుద్ది

నెల్లో మా సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. 'కానీ, సంవత్సరం గడిచిపోయింది. పెద్ద సినిమాకు మాకు పర్సంటేజ్ కావాల్సిందే. మమ్మల్ని నిర్మాతలు రెచ్చగొడుతున్నారు. మొదట మూడు వారాలు అన్నారు.. ఇప్పుడు ఆరు వారాలు అంటున్నారు. పర్సంటేజ్ సిస్టమ్ అయితేనే సినిమాలు ఆడిస్తాము. 120 మంది థియేటర్స్ ఓనర్లు దీనిస్టేజిలో ఉన్నారు. పర్సంటేజ్ సిస్టంను కావాలనే నిర్మాతలు లేట్ చేస్తున్నారు. మాకు పర్సంటేజ్ విధానం కావాల్సిందే. అది ఎంత ఇస్తారో చెప్పండి. 10,15 ఏళ్ల కింద థియేటర్స్‌కి మంచి రెవెన్యూ ఉండేది. ఇప్పుడు ఎగ్జిబిటర్స్‌కి రెవెన్యూ రావడం లేదు. కానీ, నిర్మాతలకు 14 రకాలుగా ఆదాయం వస్తోంది'.. పర్సంటేజ్ విధానం కొత్త విషయం కాదు. అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ఉంది. కాబట్టి కూర్చుని పర్సంటేజ్‌ను తేల్చండి. అన్ని సినిమాల రిలీజ్ సాఫీగా జరుగుతుంది. మీటింగ్‌లో కూడా పర్సంటేజ్‌కు సైన్ చేస్తేనే పెద్ద రిలీజ్‌కు ఒప్పుకుంటామని చెప్పాము. సబ్ కమిటీలో మెంబర్స్‌గా ఉండి.. మాకు కావలసిన పర్సంటేజ్‌ను సాధించుకుంటాం. మెగాస్టార్ చిరంజీవి పిలిస్తే వెళతాం. పెద్దమనిషికి మా బాధలు చెప్పుకుంటాం. పర్సంటేజ్ సిస్టమే ఉండాలి. రెంటల్ మాట వద్దు' అని అన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు

విమర్శించారు. సెంట్రింగ్ కార్మికులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. శనివారం ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ మహాధర్నాకు కవిత మద్దతు ప్రకటించారు. ఈ ధర్నాకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రెండు రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించాలని కవిత డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే రెండు రోజుల తర్వాత తానే స్వయంగా ధర్నాలో కూర్చుంటానని స్పష్టం చేశారు. సెంట్రింగ్ కార్మికుల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని.. న్యాయమైనవేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మాటిచ్చారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా విద్య, వైద్యం అందిస్తామని కవిత స్పష్టం చేశారు.

## భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం

న్యూఢిల్లీ,మే24 : భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా- భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని.. భారతీయ కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరఫున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్ లో దాదాపు గంటకు పైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్‌కు మరో ఇంధనం సరఫరా చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రధాని మోదీకి, ట్రంప్‌నకు మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని రూబియో అన్నారు. వారిద్దరూ కేవలం తాత్కాలిక ప్రయోజనాల గురించే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలపైనా దృష్టిపెడతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశంలో మండుతున్న ఎండల గురించి మాట్లాడుతూ.. వేడిగా ఉన్నందున తన ప్రసంగాన్ని క్లుప్తంగా ముగించాలనుకుంటున్నానంటూ చమత్కరించారు. అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో భేటీపై ప్రధాని మోదీ స్పందించారు. భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతితోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలు తదితర అంశాలపై చర్చలు జరిపామన్నారు. భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ శ్రేయస్సు కోసం అమెరికాతో కలిసి పని చేస్తామన్నారు. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలను పరిష్కరించుకోవడానికి శాంతియుత చర్చలు జరపాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు.

## ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

న్యూఢిల్లీ,మే24 :కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధాన మంత్రికి మొక్కను బహుకరించారు. కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కలవటంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా కలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను'.. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది. ప్రజల హృదయాల్లో ఆయన ఎందుకు అపారమైన ఆదరణ పొందారో ఆ క్షణంలో మరింత స్పష్టంగా తెలిసింది. ప్రత్యేకంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే మహత్తర ఆలోచనకు ప్రేరణగా నా తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహుకరించడం మా కుటుంబానికి ఎంతో మధురమైన, గర్వకారణమైన క్షణంగా నిలిచిపోతుంది. ఆయన చూపిన ప్రేమ, ఆప్యాయత, ఆశీస్సులకు మేమెప్పటికీ కృతజ్ఞులమే. మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు' అని అన్నారు.

## గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రిమండలి చర్చించింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది. 2027 గోదావరి పుష్కరాల పనులకు రూ.1,000 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తొలివిడతగా రూ.300 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు నిరుద్యోగ యువతకూ మంత్రిమండలి గుడ్ న్యూస్ చెప్పింది. కరీంనగర్ జిల్లా గంగాధరలోని డిగ్రీ కళాశాలలో నియామకాలకు పచ్చజెండా ఊపింది. 20 రెగ్యులర్ టీచింగ్ పోస్టులు, 6 నాన్ టీచింగ్ పోస్టులు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన మరో 3 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మహబూబాబాద్ జిల్లా కే.సముద్రం అగ్నిమాపక కేంద్రానికి సంబంధించి 18 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## యాదగిరిగుట్టలో సీఎం పర్యటన

కోట్లతో కొండపై స్వామివారి నిత్య కళ్యాణ మండప నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంసేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

## తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ ఉండనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి నిర్దేశం చేశారు. ప్రజల ప్రాణ రక్షణకే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వడగాల్పులతో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని చెప్పుకొచ్చారు. ఎండ తీవ్రతపై ప్రజలకు గంట గంటకు హెచ్చరికలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. హీట్‌వేవ్‌పై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎండదెబ్బకు గురైన వ్యక్తులకు ఆయా ఆస్పత్రులు అత్యవసర చికిత్స అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే తెలంగాణలో భానుడి భగభగలు తీవ్రరూపం దాల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండగా, 18కు పైగా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. పరిస్థితి తీవ్రంగా మారడంతో అధికారులు 18 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ లోనూ ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి 43 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాలు తీవ్ర వడగాలుల ప్రభావానికి గురవుతున్నాయి. వడదెబ్బ ప్రభావం ఆందోళనకరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ కారణంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అలసటగా ఉంటుంది, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వేడిగా ఉన్నప్పుడు ఎక్కువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. కండరాల నొప్పి ఉంటుంది. హీట్ ఇంజురీలో శరీర భాగాలు దెబ్బతినే అవకాశం ఉంది. కిడ్నీ, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. హీట్ స్ట్రోక్ తీవ్రమైన సమస్య.. దీనిలో శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. దీని కారణంగా మెదడు పనితీరు దెబ్బతింటుంది. స్ట్రోక్ సంభవించవచ్చు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈ వడదెబ్బ నుంచి తప్పించుకోవాలంటే.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకపోవడం మంచిది. షుగర్, బీపీ పేషెంట్లు మెడికేషన్ సక్రమంగా తీసుకోవాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగకపోవడమే మంచిది. అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముదురు రంగు దుస్తులు కాకుండా తేలికపాటి లేత రంగు దుస్తులను ధరించాలి. ఆల్కహాల్ శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి. ఎండాకాలంలో మద్యానికి దూరంగా ఉండటం మంచిది. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన నిమ్మరసం లాంటివి శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి భర్తీ చేస్తాయి. దోసకాయలు, పుచ్చకాయలు, దానిమ్మ, బత్తాయి లాంటి పండ్లు తీసుకోవాలి. వేసవిలో తేలికపాటి వ్యాయామాలు ఉదయం 8 గంటల్లోపే ముగించాలి. వడదెబ్బ లక్షణాలు కనిపించగానే చికిత్స అందించాలి. లేదంటే శరీరం పూర్తిగా నిర్జలీకరణం చెంది.. బీపీ, పల్స్ పడిపోయి కొన్నిసార్లు ప్రాణాలు పోవచ్చు.

## రెండోవిడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. కేబినెట్ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ కుమార్‌లు మీడియాకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులంతా అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అని మంత్రి పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాల న్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖీఆ÷ూలో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని డిసిఎంఎస్‌లను మార్క్ ఫెడ్లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ హాకాలో విలినం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

వివరించారు. 'రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. సంజీవని పథకం విస్తరణలో భాగంగా డబ్బు, హోదా, కార్లు ఎన్ని ఉన్నా.. అన్నింటికీ మించింది ఆరోగ్యమేనని గుర్తు చేశారు. సంజీవని పథకం కింద ఇంటి నుంచే 74 రకాల వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశముందన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి, నివారించేందుకు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. గత జూలైలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా 42 రకాల వైద్య పరీక్షలను ప్రజల ఇళ్ల వద్దే నిర్వహించి, రిపోర్టులు అందిస్తామన్నారు. డాక్టర్ అపాయింట్‌మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఎఐ డాక్టర్ ద్వారా కూడా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఒక ఎఐ డాక్టర్ ఉంటాడని స్పష్టం చేశారు. వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలను గట్టెక్కించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తు చేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన వైద్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటామని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సిఎం చంద్రబాబు అన్నారు. సమర్థ నీటి నిర్వహణతో భూగర్భ జలాలను పెంచగలిగామని, దీనికి అన్నమయ్య జిల్లానే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం చర్యలతో అక్కడ భూగర్భ జలాలు 8.5 మీటర్లు పెరిగి, పచ్చదనం పెరిగిందన్నారు. రాష్ట్రమంతా తీవ్ర ఉష్ణోగ్రతలు ఉంటే, అన్నమయ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయని, పిడుగురాళ్లలో 49 డిగ్రీలు నమోదైతే, అన్నమయ్యలో 40 డిగ్రీలే ఉందని నివేదికలను ఉటంకించారు. సాగునీటి ప్రాజెక్టులపై సంకల్పంతో పనిచేస్తున్నామని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తామో క్యాలెండర్ విడుదల చేశామని చంద్రబాబు తెలిపారు. నీవా పనులు పూర్తి చేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తెస్తామని, కల్యాణి డ్యాంకు కూడా నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. గాలేరు-నగరి, మల్లెమడుగు, సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్ వంటి ప్రాజెక్టుల పూర్తికి గడువులను ప్రకటించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

'సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎం మాట్లాడారు. రప్పారప్పా రంకెలు.. జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలా..సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే.. ప్రజాహితం కోసం తోక కట్ చేస్తానని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి చోటులేదని సీఎం అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఇవ్వాలి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకొక నాటకమాడుతున్నారు. అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? దళిత యువకుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వారికి సన్మానాలా? కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు.. తల్లి, చెల్లికి ఆస్తులివ్వకుండా వేధించారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వారు.. ప్రజలను ఏం చూస్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. నేను ప్రజల సేవకుణ్ణి.. పెత్తందారు కాదు. నిరంతరం పనిచేసి పేదల రుణం తీర్చుకుంటా. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించింది. ఎన్డీయే కూటమి అని సీఎం అన్నారు. జగన్ నంగనాచిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని విమర్శించారు. మాజీ మంత్రి వివేకా హత్యకేసులో తనపై దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. బాబాయ్ హత్యలో తనపై నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారని దుయ్యబట్టారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను చంపిన ఎమ్మెల్సీ అనంతబాబుకు.. జగన్ సన్మానం చేశారని సెటైర్లు గుప్పించారు. తల్లి, చెల్లిని చూడనివారు ప్రజలకు మంచి చేస్తారా..? అని ప్రశ్నించారు.

## మాసాబ్ ట్యాంక్‌లో దారుణ ఘటన

హైదరాబాద్,మే23 : హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో న్యాయవాది ఖాజా మొహియుద్దీన్‌పై ప్రత్యర్థులు దాడికి తెగబడ్డారు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన న్యాయవాదిని దుండగులు కారుతో బలంగా ఢీకొట్టారు. పక్కా ప్లాన్‌తో న్యాయవాది కోసం వేచి చూస్తున్న దుండగులు.. ఖాజా మొహియుద్దీన్ బయటకు వచ్చిన వెంటనే అత్యంత వేగంగా వచ్చి ఢీకొట్టి పరారయ్యారు. కారు ఢీకొట్టిన వెంటనే న్యాయవాది గాల్లోకి ఎగిరి కిందపడ్డారు. దీంతో ఆయనకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు.. మొహియుద్దీన్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.అయితే ఆయన అప్పటికే మృతి చెందారు. న్యాయవాదిపై హత్యాయత్నం దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. న్యాయవాదిపై దాడి సమాచారం తెలుసుకున్న తోటి న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాజా మొహియుద్దీన్‌ను కారుతో ఢీకొట్టిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇది న్యాయవ్యవస్థపైనే దాడి అని వారు అభివర్ణించారు. ఈ ఘటనపై నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. న్యాయవాదిపై దాడికి గల కారణాలు, ఆయనపై ఎవరు దాడి చేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కారు నంబర్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇకపోతే మాసబ్‌ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ కన్నుమూశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ న్యాయవాది తుదిశ్వాస విడిచారు. న్యాయవాది తన కారు వద్దకు వచ్చి వెనక సీట్లో బ్యాగు పెట్టి.. డ్రైవింగ్ సీట్‌లో కూర్చోబోతున్న సమయంలో ఒక్కసారిగా దుండగులు కారుతో అతివేగంగా దూసుకొచ్చి బలంగా ఢీకొట్టారు. క్షణాల్లోనే ఈ ఘటన చోటు చేసుకుంది. న్యాయవాదికి తీవ్రమైన గాయాలవడంతో వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే న్యాయవాది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. చివరకు చికిత్స పొందుతూ మొయునుద్దీన్ ప్రాణాలు కోల్పోయారు. సీసీటీవీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. కారు నంబర్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## హరీష్ రావువి పగటి కలలు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

## ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలి

2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

## దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని ంఱ÷ుజలను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి. రక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది. 2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణేశ్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టుకు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# సంపాదకీయం

## రిజర్వేషన్లతో కొందరికే లబ్ది !

స్వాతంత్ర్యం లభించి 80ఏళ్లకు చేరువలో ఉన్నాం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ప్రజలు త్యాగాలు చేస్తుంటే కొందరు ఫలితాలు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు అనుభవిస్తున్న లగ్జరీ జీవితం అంతా ఇంతా కాదు. ఒక్కసారి ఎమ్మెల్యే, ఎంపి అయితే చాలు..జీవితాంతం సుఖంగా బతికేయవచ్చున పరిస్థితి ఏర్పడింది. పేరుకే ప్రజాస్వామ్యం కానీ.. అదృష్టమంతా ప్రజాప్రతినిధులదే. అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని ప్రజలను ఓట్లేసే పురుగుల్లా చూస్తున్నారు. కొన్ని తాయిలాలు ప్రకటించి, మొత్తం అధికారం, ఆర్థిక స్వేచ్ఛ వారు అనుభవిస్తున్నారు. అందుకే ప్రజల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆగ్రహం అప్పుడప్పుడు కట్టలు తెంచుకుంటోంది. ఒక్కోసారి చిన్న సమస్యగా ఉన్న వ్యవహారం పెద్ద ఎత్తున ఉవ్వెత్తున ఎగిసి పడుతోంది. ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. ప్రజల్లో ఏమూలో దాగివున్న ఆగ్రహం ఇలా బయటకు వస్తోంది. వివిధ రూపాల్లో ఉన్న వ్యతిరేకత ఒక్కటైతే రాజకీయ పార్టీల నేతలు తట్టుకోవడం కష్టం. అనేక దేశాల్లో ఇలాగే ప్రజాగ్రహం కట్టలు తెంచుకున్న సంగతి చూశాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, వెనిజులా తదితర దేశాల్లో ప్రజల ఆగ్రం ఎలా పరిణమించిందో చూశాం. అందువల్ల పాలకులు ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. వాటిని ఆచరణలో పెట్టాలి. నిరంతరం సమస్యలతో పోరాడుతున్న ప్రజలను పట్టించుకోవాలి. తమ సుఖం కాదు..ప్రజల సంక్షేమం ముఖ్యమని గమనించాలి. ధాన్యం కొనుగోలల్లు కావచ్చు, ఫీజుల మోత కావచ్చు...నిరుద్యోగం కావచ్చు...ఇలా అనేక సమస్యలపై ప్రజల్లో ఆందోళనలు గూడుకట్టుకుని ఉన్నాయి. అంఉదకే తరతరాలుగా అధికారంలో తామే ఉండాలన్న కుటిల రాజకీయాలు మానాలి. ఇకపోతే తాజాగా సుప్రీం ధర్మాసనం రిజర్వేషన్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. దీనిపై చర్చ జరగాలి. చట్టసభల్లో ఇలాంటి వాటిపై చర్చించాలి. కొందరే రిజర్వేషన్ల ఫలాలు అనుభవించడంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. క్రిమీలేయర్ ఉండాలని ఆయన ఆనాడు అభిప్రాయ పడ్డారు. కొందరు రిజర్వేషన్లు అనుభవించాక, తమ కుటుంబంలోని వారంతా అదే రిజర్వేషన్ల మెట్లెక్కాలని చూస్తున్నారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎందుకంటే ఇలా ర ఇజర్వేషన్లు పొందిన వారు రాజకీయంగా వారే స్థిరపడిపోతున్నారు. ఉన్నత శ్రేణి ఉద్యోగలు సాధించిన ఐఎఎస్, ఐపిఎస్‌లు కూడా తమ పిల్లకు రిజర్వేషన్లు పొందుతున్నారు. దీనినే సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. ఇది చర్చించాలి. లేకుంటే ప్రజల్లో ఇలాంటి వ్యత్యాసాలపైనా వ్యతిరేకత వస్తుంది. ఎక్కడో ఒకచోట దీనికి చెక్ పెట్టాలి. రిజర్వేషన్లు ఎల్లకాలం కాదన్న నిజం బయటకు రావాలి. అవసరమైతే చట్టం చేయాలి. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం రిజర్వేషన్ కోటాను ఆశించడం సరికాదన్నారు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. రాజకీయంగా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పొందుతున్న వారు తమ కుటుంబాలకు కూడా రిజర్వేషన్ కోటాలో లబ్ది పొందుతున్నారు. ఒకే కుటుంబం నుంచి రిజర్వేషన్ల కోటాలో ఎన్నికై ఎమ్మెల్యేలు, ఎంపిలు అయి మంత్రి పదవులు అనుభవిస్తున్నారు. ఇలాంటి వారివల్ల పక్కన ఉన్నవారు ఎన్నటికీ రిజర్వేషన్లు పొందలేక పోతున్నారు. దీనిపై దేశవ్యాప్తం చర్చ జరగాలి. కాక్రోచ్ జనతాపార్టీ కూడా చర్చించాలి. వెనకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలకు చెందిన పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అలాంటి వారు కూడా రిజర్వేషన్లు కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి తల్లిదండ్రులిద్దరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అయినందున క్రీమీలేయర్ కిందకు వస్తారని.. రిజర్వేషన్ వర్తించదంటూ ఆ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు రాజకీయాల్లోనూ రిజర్వేషన్లపై చర్చించాలి. అప్పుడే మిగతా వారికి రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయి.

# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

## -జిల్లావ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి ,-జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష 2026 నిర్వహణకు జిల్లావ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి గదిలో సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన మెటీరియల్‌ను పరిశీలించడంతో పాటు తాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను తనిఖీ చేశారు. హాల్ టికెట్ నెంబరింగ్, ఇన్విజిలేటర్లు, రూట్ అధికారులు మరియు ఇతర సిబ్బంది విధులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం (24-05-2026) రెండు సెషన్లలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు రెండో సెషన్ జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా



4,075 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని వెల్లడించారు. పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయబడతాయని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, గడియారాలు తీసుకురావద్దని సూచించారు. హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

జిల్లాలోని హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఫాతిమానగర్‌లోని సెయింట్ గాబ్రియల్ హై స్కూల్, హంటర్ రోడ్డులోని న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్, అడ్వకేట్స్ కాలనీలోని ఎస్సార్ నేషనల్ హై స్కూల్, వడ్డేపల్లిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ములుగు రోడ్డులోని శ్రీ గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల, భద్రకాళి దేవాలయం సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, లాల్ బహుదూర్ కళాశాల మరియు అశోక జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యూపీఎస్సీ సెంట్రల్ ఇన్‌స్పెక్షన్ అధికారి శుభం గాద్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎం. రెహమాన్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, రూట్ అధికారి భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ బి. శ్రీనివాస్ మృతికి నివాళులు అర్పించిన పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి



గోదావరిఖని మే-23(విజన్ ఆంధ్ర)పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ బి.శ్రీనివాస్ నిన్న సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌తో కలిసి గోదావరిఖని శ్రీనగర్ కాలనీ (వినాయక్ నగర్)లోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన డీసీపీ, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 1996 సంవత్సరంలో హోంగార్డ్‌గా ఎంపికైన బి. శ్రీనివాస్ గత మూడు దశాబ్దాలుగా పోలీస్ శాఖలో నిబద్ధత, నిజాయితీతో ప్రజా సేవలో విశేషంగా పనిచేశారని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం పోలీస్ శాఖకు, కుటుంబ సభ్యులకు, సహచర సిబ్బందికి తీరని లోటని పేర్కొన్నారు. శ్రీనివాస్ అందించిన సేవలను ఎప్పటికీ స్మరించుకుంటామని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం, ఓర్పు కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని, పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు.

అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పోలీస్ శాఖ తరపున రూ.10,000 చెక్కును కుటుంబ సభ్యులకు డీసీపీ అందజేశారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి,రామగుండం సీఐ కృష్ణ,హోంగార్డ్ ఆర్ఐ పెద్దన్న,ఎంటీవో మల్లేశం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కుమారుడు ట్రంప్ జూనియర్ వివాహం

### ప్రస్తుత పరిస్థితుల్లో హాజరు కాలేనన్న ట్రంప్

వాషింగ్టన్,మే23 ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న తన పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి తాను హాజరుకాక పోవచ్చని పేర్కొన్నారు. ఆ వేడుకకు హాజరైనా.. హాజరుకాకపోయినా తప్పుడు వార్తలతో తనను చంపేస్తారని చమత్కరించారు. అందుకే వివాహానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని.. అయితే ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో అది కష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు. 48 ఏళ్ల డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ఈ వారాంతంలో తన ప్రియురాలు బెట్టినా ఆండర్సన్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ వేడుక బహమాస్‌లో జరగనుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ వివాహానికి సన్నిహితులను మాత్రమే ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ట్రంప్ జూనియర్ 2005లో వెనెసాను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో 13 ఏళ్ల తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2018లో విడాకులు తీసుకున్నారు.

## విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అధికారిక డీలర్ల వద్ద నుంచే కొనుగోలు చేయాలి**

**బిల్లు తప్పనిసరిగా తీసుకొని భద్రపరచుకోవాలి**

ఖమ్మం జిల్లా బ్యూరో, మే 23(విజన్ ఆంధ్ర) : రాబోయే సాగు సీజన్‌లను దృష్టిలో ఉంచుకుని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ ధరలకు విత్తనాలు అందిస్తామని, అధిక దిగుబడి వస్తుందని ప్రచారం చేస్తూ రైతులను మోసం చేసే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని, రైతులు అలాంటి మోసపూరిత ప్రచారాలను నమ్మకుండా అధికారిక లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. అనధికారిక వ్యక్తులు లేదా గుర్తింపు లేని వ్యాపారుల వద్ద నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలని, వ్యవసాయ శాఖ సూచించిన ధ్రువీకరించిన రకాల విత్తనాలనే వినియోగించాలని, తెలియని కొత్త రకాల విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. విత్తనాలను కొనుగోలు చేసే ముందు సంబంధిత వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులపై సమాచారం తెలిసినా లేదా ఎవరైనా అనుమానాస్పదంగా విక్రయించే ప్రయత్నం చేసినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1077 కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం



జిల్లా కంట్రోల్ రూమ్ తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల, ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అప్రమత్తంగా వ్యవహరించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## యాదగిరిగుట్టలో రూ.99.55 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**వేద పాఠశాల,దీక్షాపరుల సదనం,నిత్య కల్యాణ మండపం,మెట్ల మార్గాల నిర్మాణం.500 మంది విద్యార్థులకు వేద విద్య.**

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 23,(విజన్ ఆంధ్ర)యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 43.79 కోట్లతో వేద పాఠశాల నిర్మాణం,రూ. 9.86 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణం,రూ. 1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి పైకప్పు నిర్మాణం,రూ. 1.34 కోట్లతో రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణం, రూ. 43.12 కోట్లతో దీక్షాపరుల సదనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి పర్యవేక్షణలో వేదమంత్రాల మధ్య వేద పాఠశాలకు భూమి పూజ నిర్వహించారు. 15 ఎకరాల విస్తీర్ణంలో 1,40 వేల చదరపు అడుగులలో మూడు దశలలో వేద పాఠశాలను నిర్మిస్తున్నారు. మొదటి దశలో వేద పాఠశాల నిర్మాణం చేపట్టనున్నారు. 500 మంది వేద విద్యార్థులకు విద్యాభ్యసించే అవకాశం కల్పిస్తారు. వేద పాఠశాలలో విద్యార్థులకు అకామడేషన్‌తో పాటు నివాస భవనాలు,డైనింగ్ హాల్ నిర్మాణం చేపడుతున్నారు. పక్కనే యజ్ఞశాల,యాగశాలలు నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్రరోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఉమ్మడి నల్గొండ



జిల్లా ఇంచార్జి మంత్రి,ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వేముల వీరేశం,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, దేవాదాయ శాఖ సెక్రటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ధార్మిక సలహాదారు,రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై లారీల కోసం రైతుల రాస్తారోకో..

జగదేవ్‌పూర్: ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ఆగ్రహించిన రైతులు శనివారం జగదేవపూర్ మండలం మునిగడపలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే గంటకు పైగా నిలిచిపోయాయి. రైతుల రాస్తారోకతో కిలోమీటర్ మేర వాహనాలు స్తంభించాయి. ఎండ వేడిమి, ఉక్క పోత తట్టుకోలేక ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి ఇరవై రోజులు గడుస్తున్నా లారీలు రాకపోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జగదేవపూర్ మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని తీసుకువచ్చారు.

## వినోభానగర్‌లో ఉపాధి హామీ పనులను ఎం పీ ఓ పరిశీలన

### గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యం లో ఎండ తీవ్రత పట్ల కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



జూలూరుపాడు మే 24 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం, వినోభానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఏ.పీ.ఓ గ్రామ సర్పంచ్ నవీన్ గంగావత్ మే 23 తేదీ శనివారం ఉపా ధి హామీ పథకం పనుల నిమిత్తం క్షేత్రస్థాయి లో పర్యటించి పరిశీలించారు. ప్రస్తుతం వేసవి కాలంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగి ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలకు చేరుకుంటున్న నేపథ్యంలో, పనులకు వెళ్తున్న కూలీలు వడదెబ్బలకు గురై ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కూలీలకు చల్లటి మజ్జిగ/మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. వినోభానగర్ నుండి ఉ పాధి పనులకు ప్రతిరోజూ సుమారు 130 మంది కూలీలు హాజరవుతున్నారని, వారు ఎండ దెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏ.పీ.ఓ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈ సందర్భంగా సూచించారు. ఈ మండుటెండల్లో తమ దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతీ తరపున సకాలంలో స్పందించి ఈ సదుపాయం కల్పించడం పట్ల ఉపాధి హామీ కూలీలు సర్పంచ్ కి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం కీలకం

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




ఖమ్మం జిల్లా బ్యూరో, మే 23(విజన్ ఆంధ్ర) : పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టూరిజం కిట్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్ని టూరిజం కిట్‌ను విడుదల చేసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సహజసిద్ధమైన పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పర్యాటక వారోత్సవాలు దోహద పడతాయని అన్నారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, పర్యాటక రంగం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు పర్యాటక రంగ అభివృద్ధే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏఈ నరేష్ నాయక్, ఖమ్మం టూరిజం సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, యువత, తదితరులు పాల్గొన్నారు.

## యువజన క్రీడా వారోత్సవాలు..

సూర్యాపేట మే 23:(విజన్ ఆంధ్ర)ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర యువజన మరియు క్రీడల శాఖ వారు తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను మే 01 నుండి మే 12 వరకు రాష్ట్రంలో వివిధ జిల్లాలో జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగులకు మే 02 న నల్లగొండ నందు జాబ్ మేళా నిర్వహించారు. ఇట్టి జాబ్ మేళాలో సూర్యాపేట జిల్లాలోని 89 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించడం జరిగినది. ఈ ఉద్యోగ సాధన కార్యక్రమము ద్వారా ఉద్యోగాలు పొందిన వారికి శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయములో నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఉద్యోగం సాధించిన వారందరికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. మరియు 2అఽ ఎడిషన్ సీఎం కప్ 2025 లో చెస్ క్రీడాలో రాష్ట్ర స్థాయిలో మెడల్ సాధించిన ఓరుగంటి అనంత లక్ష్మి ని సన్మానించి రూ. 5 వేలు నగదు పురస్కారం అందజేశారు.

# చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం

## -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం జిల్లా బ్యూరో, మే 23 (విజన్ ఆంధ్ర) : అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కల్లూరు డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సరిహద్దు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేసే వాహనాలపై (ట్రాక్టర్లు, టిప్పర్లు) చట్టపరమైన కేసులు నమోదు చేసి సీజ్ చేయాలన్నారు. గంజాయి రవాణాను అడ్డుకోవడానికి స్థానిక పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అదేవిదంగా రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు లేదా మిల్లులకు తరలకుండా గోదాములు, వాహనాలపై నిఘా పెంచి, కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నాన్-బైలబుల్ కేసులు పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు. పండుగల సమయంలో చట్టవిరుద్ధంగా పశువుల రవాణా, వధింపులు జరగకుండా జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల విస్తృత తనిఖీలు చేయన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం చాల కీలకమన్నారు. సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్, ఏసీపీ సాంబరాజు, ఇన్స్పెక్టర్ శ్రీహరి, ముత్తులింగం, సర్వయ్య, ఎస్సై లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో పూర్తి నిర్లక్ష్యం రైతుల అగచాట్లు పట్టని ప్రభుత్వం: వేముల

నిజామాబాద్,మే23: పంట కొనుగోలులో దారుణంగా విఫలమైన ప్రభుత్వం అన్నదాతల ఆత్మహత్యలపై తప్పుడు లెక్కలు చెప్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి మండిపడ్డారు. ధాన్యం ఎక్కడా సక్రమంగా కొనగడం లేదన్నారు. నిజామాబాద్‌కు వస్తే రైతులు పడుతున్న అగచాట్లను చూపిస్తానని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు పది మందిపైనే ఉన్నారని, కానీ ఒక్కరూ చనిపోలేదని మంత్రి అనడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు. 'పంటలు కొనక పోవడంతో గగ్గోలు పెడుతూ రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులు ప్రాణాలు కోల్పోయినా నిస్సిగ్గుగా అబద్దాలు చెప్తున్నారని విరుచుకుపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి రైతుల మరణాల వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించా రు. మండుటెండల్లో రైతులు పంటలు అమ్ముకొనేందుకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

## తెలంగాణ ప్రభుత్వము

**కలెక్టర్, వరంగల్ వారి ప్రాథమిక ప్రకటన** (preliminary notification) Gazette No. 28/2026, dt.19.05.2026

కలెక్టర్, వరంగల్ లేఖ.నెం.జి./1782/2022 తేది. 19.05.2026.

ఫైల్ నెం A/577/2017

[చట్టం - 30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ - 1 రూల్ 19 ప్రకారం]

**ఫారం - VI.**

కార్యనిర్వాహక ఇంజినీర్ జె చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం వరంగల్ డివిజన్ నెం.2 గారి రిక్విజిషన్ ప్రకారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం, మేడపల్లి గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరము [4.01] గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా రంగయ్య మరియు ఎర్రయ్య చెరువు 6 R- డిస్ట్రిబుటరి ఎడమ కాల్వ నిర్మాణం నిమిత్తం ఈ దిగివ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున, భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టము-2013 లోని సెక్షన్ - 11 [1] అనుసరించి ప్రకటన జారీ చేయనైనది. భూసేకరణలోని సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం -2013 [నెం.30/2013] లోని 10 [A] అనుసరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము GO NO 63 నీటిపారుదల మరియు వాణిజ్య ప్రాంత అభివృద్ధి శక Dt:09.07.2017 అనుసరించి మినహాయించదగిన పరిధిలో ఉన్నందున చాప్టర్-2. లోని సామాజిక ప్రభావం అధ్యాయన నివేదిక మరియు చాప్టర్- 3. లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు. కావున ఈ ప్రాజెక్ట్ క్రింద వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామములోని విస్తీర్ణం ఎ,, [4.01] గుంటలు గల భూమి ఈ క్రింది చూపిన విధంగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము : మేడపల్లి. మండలం:నల్లబెల్లి. జిల్లా: వరంగల్

K.M.0.000 To 1.300 [T.E]

| క్రమ సంఖ్య | సర్వే నెం | భూమి రకము మెట్ట/తరి | భూమి వాధం పటా/ప్రభుత్వ/ఇనామ్ | భూసేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు | కట్టడములు/చెట్లు/భావులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 139 | మెట్ట | LTR | 0.03 | పట్టాదారు కల్తి గాదయ్య, ప్రస్తుతం మోఖపై వున్నవారు. భూక్య నగేందర్,తండ్రి హనుమ | లేవు |
| 2 | 141 | మెట్ట | LTR | 0.03 | పట్టాదారు కల్తీ గాదయ్య ప్రస్తుతం మోఖపై వున్నవారు. భూక్య నాగేందర్,తండ్రి హనుమ | లేవు |
| 3 | 154 | మెట్ట | LTR | 0.26 | పట్టాదారు ఖరిజు ఖాతా ప్రస్తుతం మోఖపై వున్నవారు. పెరుమాండ్ల రవి, తండ్రి. హనుమంతు. | లేవు |
| 4 | 155 | మెట్ట | పట్టా | 0.05 | పట్టాదారు సుల్తాన్ మహ్మద్ మైనోద్దీన్. ప్రస్తుతం మోఖపై వున్నవారు. మేరుగు సాంబలక్ష్మీ,భర్త సారంగాపాణి | లేవు |
| 5 | 155 | మెట్ట | పట్టా | 0.04 | పట్టాదారు సుల్తాన్ మహ్మద్ మోహినోద్ది ప్రస్తుతం మోఖపై వున్న వారు. చిల్వూరి సుదర్శన్ రెడ్డి, తండ్రి ఆది రెడ్డి. | లేవు |
| 6 | 128 | మెట్ట | LTR | 0.10 | పట్టాదారు ఖరిజు ఖాతా ప్రస్తుతం మోఖపై వున్నవారు. మల్యాల శ్రీనివాస్ రావు, తండ్రి. పుల్లయ్య | లేవు |
| 7 | 127 | మెట్ట | LTR | 0.07 | పట్టాదారు కల్తీ నర్సయ్య ప్రస్తుతం మోఖపై వున్న వారు. చిల్వూరి సుదర్శన్ రెడ్డి, తండ్రి ఆది రెడ్డి. | లేవు |
| 8 | 128 | మెట్ట | LTR | 0.24 | పట్టాదారు ఖరిజు ఖాతా ప్రస్తుతం మోఖపై వున్న వారు. చిల్వూరి సుదర్శన్ రెడ్డి, తండ్రి. ఆది రెడ్డి. | లేవు |
| 9 | 159/21 | మెట్ట | పట్టా | 0.03 | పట్టాదారు చిల్వూరి సరిత ప్రస్తుతం మోఖపై వున్నవారు. చిల్వూరి సరిత భర్త చిల్వూరి సుదర్శన్ రెడ్డి, | లేవు |
| 10 | 159/1/అ | మెట్ట | పట్టా | 0.02 | పట్టాదారు మొహమ్మద్ మైనోద్దిన ప్రస్తుతం మోఖపై వున్న వారు. MD రఫీ తండ్రి రహీముద్దీన్ | లేవు |
| 11 | 127 | మెట్ట | LTR | 0.04 | పట్టాదారు కల్తీ నర్సయ్య. ప్రస్తుతం మోఖపై వున్నవారు. పేరుమాండ్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య | లేవు |
| 12 | 127 | మెట్ట | LTR | 0.10 | పట్టాదారుకల్తీ నర్సయ్య.. ప్రస్తుతం మోటపై వున్నవారు. అక్కపెల్లి రమష్ తండ్రి సదానందం. | లేవు |
| 13 | 159/1/అ | మెట్ట | పట్టా | 0.18 | పట్టాదారు సుల్తాన్ మహ్మద్ మైనోద్దీన్ ప్రస్తుతం మోఖపై వున్నవారు. అక్కపెల్లి రమష్ తండ్రి. సదానందం. | లేవు |
| 14 | 159/1/అ | మెట్ట | పట్టా | 0.07 | పట్టాదారు దిడ్డి చెన్నమల్లు ప్రస్తుతం మోఖపై వున్నవారు. సంగునూరి శంకర్, తండ్రి ఉపేందర్ | లేవు |
| 15 | 159/2/3 | మెట్ట | పట్టా | 0.02 | పట్టాదారు Md. హుస్సే ప్రస్తుతం మోఖపై వున్న వారు. వీ.ఎ. హుస్సేన్, తండ్రి, యాకుబ్ మియా, | లేవు |
| 16 | 119/1 | మెట్ట | పట్టా | 0.01 | పట్టాదారు ఆకారపు ఎల్లయ్య, తండ్రి ....... ప్రస్తుతం మోఖపై వున్నవారు. కొండోజు ఉపేందర్, తండ్రి సమ్మయ్య | లేవు |
| 17 | 119/4 | మెట్ట | పట్టా | 0.05 | పట్టాదారు ఆకారపు రాజయ్య ప్రస్తుతం మోఖపై వున్నవారు. కొండోజు సుభద్ర, భర్త, ఓంకార్ దారి. | లేవు |
| 18 | 119/3 | మెట్ట | పట్టా | 0.15 | పట్టాదారు Md. యాకుబ్ మీయా, బిఎండి మహమ్మద్ అలీ) ప్రస్తుతం మోఖపై వున్న వారు. వీ.ఎ. యాకుబ్ మీయా, తండ్రి. మహబూబ్ అలీ. | లేవు |
| 19 | 118/1 | మెట్ట | పట్టా | 0.09 | పట్టాదారు ఆకారపు నర్సయ్య, తండ్రి..... అనుభవదారు మరియు ప్రస్తుతం మోఖపై వున్నవారు. Md. యాకుబ్ మీయా, తండ్రి మహబూబ్ అలి | లేవు |
| 20 | 118/4 | మెట్ట | పట్టా | 0.03 | పట్టాదారు పూజారి రవీందర్ ప్రస్తుతం మోఖపై వున్నవారు. చిల్వూరి రాజేందర్, తండ్రి, సారయ్య. | లేవు |
| | | మొత్తం | | 4.01 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత పునరావస పునరశ్రయ హక్కు చట్టం 30 /2013 లోని నియమములోని సెక్షన్ 11 [1] ప్రకారం సంబందిత భూయజమానులకు సరైన భూ నష్ట పరిహారము చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, నర్సంపేట్ గారి కార్యాలయములో వుంచనైనది సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలో తనకి చేసుకోవచును జిల్లా కలెక్టర్, వరంగల్ గారు భూ సేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, నర్సంపేట్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబందించి సెక్షన్ 12 ప్రకారము పై తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 [4] ప్రకారం భూ సేకరణ ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండ ప్రాదమిక ప్రకటన జారి చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదాహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖీ మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూ సేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏవైన అభ్యంతరములు వున్న యెడల చట్టములోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూ సేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, నర్సంపేట్ గారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి వున్నది.

ఇట్టి ప్రకటన జారీ చేసిన [60] దినముల లోపల ఏమైన అభ్యంతరములు వున్న యెడల వారు తమ అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి. వున్నది.

| Sd/- | Sd/- | Sd/- |
|---|---|---|
| భూసేకరణ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సంపేట | అదనపు కలెక్టర్ వర్గంగల్ (రెవెన్యూ) | జిల్లా కలెక్టర్ వరంగల్ |

# జూన్ 10 నాటికి పాలకుర్తి నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయాలి

## =పాలకుర్తి నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



పాలకుర్తి, మే-23(విజన్ ఆంధ్ర)పాలకుర్తిలో నిర్మాణంలో ఉన్న నూతన తహసీల్దార్ కార్యాలయ భవన పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ 10 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ పాలకుర్తిలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయ నిర్మాణ పనులతో పాటు విద్యుత్, ఇంటర్నెట్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు తరచూ పనులను పర్యవేక్షిస్తూ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా నూతన కార్యాలయ భవనం అన్ని సౌకర్యాలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన పరిపాలనా సేవలు అందించేందుకు ఈ నూతన తహసీల్దార్ కార్యాలయం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

ఈ పర్యటనలో ఈఈ పీఆర్ శంకరయ్య, తహసీల్దార్ సునీత తదితర అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి


## =కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి ప్రతినిధి మే-23(విజన్ ఆంధ్ర)పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో చేపడుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు, మున్సిపల్ రోడ్ల అభివృద్ధి, రెవెన్యూ శాఖ పనులు, డ్రెయినేజీ నిర్మాణాలు, ఆర్ & బి, పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి కార్యక్రమాలు, 2బిహెచ్‌కే గృహ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, పనుల అమలులో ఎలాంటి జాప్యం చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, బి. గంగయ్య, సీపీవో రవీందర్, ఈఈ పీఆర్,ఆర్.&బి. ఈ.ఈ. భావ్ సింగ్ ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు అకాల మరణం వార్తలో నిజం లేదు

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపూరు గ్రామంలో వెంకటాపురం శంకరయ్య అనే రైతు అకాల మరణం అనే వార్తను పలు పత్రికలు ప్రచురించిన దృశ్య ఆ వార్తలో కొన్ని పత్రికలు నిజాన్ని వక్రీకరించి రాసినట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు అకాల మరణం పట్ల కుల్చారం మండల తహసీల్దార్ (వీ=హా) నివేదిక ప్రకారం, సంబంధిత రైతు గుండెపోటుతోనే మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు కూడా ఇదే విషయాన్ని తెలియజేసిన ట్లు నివేదికలో పేర్కొనబడినది. సంబంధిత రైతు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వం నిర్ణయించిన సీరియల్ విధానం ప్రకారమే కొనసాగుతున్నది. అయితే కొన్ని దినపత్రికలలో ధాన్యం కొనుగోలు సమస్యల కారణంగానే రైతు మృతి చెందినట్లు ప్రచురించబడిన వార్త అవాస్తవమని తెలియజేయడమైనది. దీనిని ధాన్యం కొనుగోళ్ల సమస్యలతో ముడిపెట్టి ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని స్పష్టం చేయడమైనది. మెదక్ జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబడగా, 30,210 మంది రైతుల ఖాతాల్లో రూ. 336.65 కోట్లను నేరుగా జమ చేయడం పూర్తయింది. నిరంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షలు నిర్వహిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ కొనుగోలు కేంద్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నరు .రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. కావున రైతులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది.

# పారదర్శకంగా వ్యవసాయ భూముల విలువల పెంపు వివారాలను నమోదు చేయాలి

## సి సి ఎల్ ఎ కమిషనర్ లోకేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే -23 విజన్ ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయ భూములు ,వ్యవసాయేతర భూములు విలువలు పెంపు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలనీ సిసిఎల్ ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు శనివారం హైదరబాద్ సిసిఎల్ఎ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కల్లెక్టర్లు అదనపు కల్లెక్టర్లు రాజస్వ మండలదికారులు ,సబ్ కల్లెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్బంగా అయిన మాట్లాడుతూ ఈ నేల 25 తేదీలోగా వ్యవసాయ భూములు , వ్యవసాయేతర భూములు విలువల పెంపు వివరాలను నమోదు చేయాలన్నారు పట్టణ ప్రాంతాలలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యు చైర్మన్ గా జడ్పి సి ఇ ఓ మున్సిపల్ కమిషనర్లు సభ్యులు గా గ్రామీణ ప్రాంతాలలో రాజస్వ మండల అధికారి చైర్మన్ గా తహశిల్దార్లు మండల ప్రజా పరిషత్ అధికారులు సభ్యులుగా ఉంటారని 25 లోగా కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు సమీకృత కల్లెక్టరేట్ భవన సముదయాము లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా రెవెన్యు అధికారి దాసరి వేణు , ఆసిఫాబాద్ ఆర్ డి ఓ లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములు విలువల పెంపు ప్రక్రియను పారదర్శకంగా చేపడ్తమన్నారు పట్టాణ ,గ్రామీణ ప్రాంతాల కమిటి సమావేశాలను ఈ నెల 25 న కల్లెక్టరేట్ లో నిర్వహించేందుకు పూర్తి చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం స్కీం ఆధ్వర్యంలో మహిళలపై అవగాహన కార్యక్రమం

## ఆడపిల్లలని రక్షిద్దాం ..ఆడపిల్లలని చదివిద్దాం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 విజన్ ఆంధ్ర..కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కేంద్రం స్కీం ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, బాల్యవివాహాలు, లైంగిక వేధింపులపై పోక్స్ అక్ట్ చట్టంపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ సాకేత్ మిత్ర , జూనియర్ సివిల్ జడ్జ్ అనంతలక్ష్మి ,డిస్ట్రిక్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎ. అంజనా దేవి,డి డబ్ల్యూ ఓ శారదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి మాట్లాడుతూ ..మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక నేరాలపై రక్షణ చట్టం పోక్సో చట్టం, లింగ నిర్ధారణ, మహిళల అక్రమ రవాణా, పిల్లలు అపరిచిత వ్యక్తులతో సెల్ఫోన్లో చాటింగ్ చేయడం ఫోటోలు వీడియోలు పంపడం జరుగుతుంది, సోషల్ మీడియా లో ఎవరితో మాట్లాడుతున్నారు అనే దానిపై తల్లిదండ్రులు నిగా ఉంచాలని అన్నారు, చిన్నపిల్లల ను కిడ్నాప్ చేసి భిక్షాటన చేయించడం,మహిళలను అమ్మడం , అసాంఘిక కార్యక్రమాలకు వాడుకోవడం మహిళలు బాలికలకు ఉపాధి కల్పిస్తా అని మోసగించే ముఠాలపట్ల అప్రమత్తంగా ఉండాలి మోసపోయిన బాధితులు ధైర్యంగా కేసులు నమోదు చేయాలి, కేసు నమోదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి బాధితులకు న్యాయం చేయడానికి ముందుంటామని తెలిపారు,బాధితుల తల్లి తండ్రులు వెనుకడుగు వేయకూడదని అన్నారు, ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ మరియు డి డబ్ల్యూ స్పెషలిస్ట్ రాణి, గ్రామ సర్పంచ్ కృష్ణాజి, ఉప సర్పంచ్ బంబారా గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 2న సీఎం పర్యటన: కొత్తగూడలో ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్..



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే23: విజన్ ఆంధ్ర .జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొరారి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడ గ్రామంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ యువరాజు మార్మాట్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమ స్థలాన్ని సందర్శించిన అధికారులు భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పార్కింగ్ స్థలాలు, రహదారుల మరమ్మతులు, తాగునీరు, విద్యుత్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ, అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ తో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు

# పాలీసెట్ ఫలితాల్లో శివనగర్ గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ

## -రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంక్ సాధన

## -గోల్డెన్ ఓక్ స్కూల్ చైర్మన్ గంట రవికుమార్ హర్షం




హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 23 (విజన్ ఆంధ్ర)ఈరోజు విడుదలైన తెలంగాణ పాలీసెట్ (పాలీసెట్ ) ఫలితాల్లో శివనగర్‌లోని గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థి నామాల లోకేష్ అసాధారణ ప్రతిభ కనబరిచారు. కఠినమైన పోటీతో కూడిన ఈ పరీక్షల్లో సదరు విద్యార్థి ఎంపీసీ రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంక్ ఎం బైపిసి లో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంక్ సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు. పాఠశాలలో అందించిన నాణ్యమైన విద్యాబోధన, ప్రత్యేక ప్రణాళికలు మరియు ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ర్యాంక్ సాధ్యమైందని విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ విద్యార్థి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల మేనేజ్‌మెంట్ మరియు ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన ఈ ఘన విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి మొదటి నుండి చదువులో ఎంతో ప్రతిభావంతుడని, క్రమశిక్షణ, కష్టపడే తత్వమే ఈ రోజు రాష్ట్రస్థాయిలో ఇంతటి ఉత్తమ ర్యాంక్ వచ్చిందని అన్నారు.

# ఉద్యోగ మేళాల ద్వారా నిరుద్యోగులు ఉపాది పొందాలి

## - కలెక్టర్ కె హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 విజన్ ఆంధ్ర జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉపాది అవకాశాలు మేరుగు పర్చుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు శనివారం సమీకృత సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ అద్వార్యములో యువజన వారోత్సవాల కార్యక్రమానికి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ మేళాలను సద్వినియోగశీ చేసుకొని ఉపాది అవకాశాలను మెరుగు పర్చుకోవాలన్నారు పలు కార్పోరేట్ కంపెనీలు ఆకర్షిణమయైన జీతాలు అందిస్తున్నాయని అన్నారు మే 5 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఆసిఫాబాద్ జిల్లా నుండి 11 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఎంపిక అయ్యారని అన్నారు యువజన వారోత్సవాలలో భాగంగా మే 18 నుండి మే -23 వరకు రోజుకో కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు ఈ నెల 21 న క్రీడాదినోత్సవము రోజున క్రీడాకారులకు ఆటలపోటీలు నిర్వహించడము జరిగిందని ఈ సందర్బంగా ఉద్యోగా మేళాలో ఉద్యోగాలు సాధించిన 11 మందికి నియామక పత్రాలను ,క్రిడాపోటిలలో పాల్గొన్న వారికి షీల్డ్ తో పాటు ప్రశంశ పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమములో జిల్లా యువజన మరియు క్రిడాల శాఖా అధికారి అప్పక్ అహ్మద్ జిల్లా ఇండిస్టియల్ మేనజర్ అశోక్ ,వ్యాయమ ఉపాద్యాయులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ జెడ్సీ కు వినతిపత్రం సమర్పణ

అల్వాల్, మే 23, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరిజోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ (ఐఏఎస్)నుశనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా కౌకూరు, భరత్ నగర్, మల్లికార్జున నగర్, సామల లక్ష్మి కాలనీ, శ్రీ రామలక్ష్మి కాలనీలలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన, సీసీ రోడ్లు, వర్షపు నీటి కాలువలు, వీధి దీపాలు, పార్క్ అభివృద్ధి, అంతర్గత రహదారుల నిర్మాణంతో పాటు పలు స్థానిక సమస్యలను వివరించారు. జనప్రియ ఆర్కాడియా, విల్లా ఆర్కిడ్స్, ప్రశాంత్ విహార్ కాలనీలో వర్షపు నీరు నిలిచిపోవడం, వర్షపు నీటి కాలువల నిర్మాణం తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, ఆయా సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారన్నారు.

ఈ కార్యక్రమంలో కిష్టయ్య, ధర్మారావు, గోనారం అంజి రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## లక్ష్మీ కాలనీలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో ఈదయ్య



ంచర్ల, మే 23 (విజన్ ఆంధ్ర):చర్ల మండలంలోని లక్ష్మీ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం జరుగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం పి డి ఓ) కే. ఈదయ్య క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఎఈ సందర్భంగా పని ప్రదేశంలో కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పనులు చేసే సమయంలో కూలీలు ఎండ తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు వహించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం, క్షేత్రస్థాయి సిబ్బంది మొబైల్ యాప్ ద్వారా కూలీల హాజరును (మొబైల్ అటెండెన్స్) నమోదు చేసే విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించి, పనుల్లో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.ఎఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనం జోగ మహాలక్ష్మి, ఈజీఎస్ ఈసి/ఏపీఓ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ కారం శ్రీనివాస్ రావుతో పాటు స్థానిక మేట్లు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ తగాదాలు.. కన్నతల్లి అంత్యక్రియలకు చిన్న కుమారుడు దూరం




చిన్నశంకరంపేట: కన్న తల్లి మృతి చెందితే అంత్యక్రియలు చేయవలసిన ముగ్గురు కుమారులు మృతదేహం వద్ద భూమి తగాదాలతో చేయలేని దుస్థితి నెలకొంది. చిన్న శంకరంపేట మండల పరిధిలోని బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి చంద్రమ్మకు ముగ్గురు కుమారులు. ఇద్దరు కుమారులు సొంత గ్రామంలో ఉండగా, చిన్న కుమారుడు రెడ్డి గోపాల్ చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని గాంధీనగర్లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం అనారోగ్యంతో తల్లి మృతి చెందగా, పెద్ద కుమారుడు నాగరాజు సమాచారం తెలుసుకుని అన్నదమ్ముల మధ్య భూమి వాదాలు పంపకాల పంచాయితీ రెండు సంవత్సరాల నుంచి నెలకొంది. దీంతో నాగరాజుకు చెందిన కుటుంబ సభ్యులు ఆస్తుల పంపకాలు జరిగిన తర్వాత అంత్యక్రియలు చేయాలని లేదా బాండ్ పేపర్ రాసి ఇచ్చి మధ్యవర్తి చూపిస్తేనే అంత్యక్రియలు చేద్దామని మొండికేసుకున్నారు. చిన్న కుమారుడు తల్లి అంత్యక్రియల కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోగా, అన్న నాగరాజు గ్రామంలో అంత్యక్రియల కోసం ఏర్పాటు చేసుకొని కుటుంబీకులు గ్రామస్తులతో కలిసి వచ్చి బలవంతంగా తల్లి మృతదేహాన్ని చిన్నశంకరంపేట నుంచి ఆటోలో తీసుకెళ్లారు. ఈ పంచాయితీ పోలీసుల వద్దకు వెళ్ళగా అంత్యక్రియలు బాగిర్తిపల్లిలో నిర్వహిస్తామని తేల్చి చెప్పడంతో చిన్న కుమారుడు భయం గుప్పిట్లో ఉండి కన్నతల్లి ఆఖరి చూపుకు దూరమయ్యారు. కాగా కనిపెంచిన తల్లి శవాన్ని అన్న తీసుకు వెళ్ళగా చిన్నశంకరంపేటలో చిన్న కుమారుడు గోపాల్ స్మశాన వాటికలో బొంద తవ్వి ఆచార ప్రకారం గోపాల్ ఒక కోడిని తెచ్చి పూలు ఇతర సామాగ్రి ఆ గుంతలో వేసి పూడ్చిపెట్టాడు.

## యువజన, క్రీడా వారోత్సవాల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు అవకాశం జిల్లా కలెక్టర్ సన్మానం




వరంగల్ జిల్లా ప్రతినిధి మే23(విజన్ ఆంధ్ర);-ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన మరియు క్రీడా వారోత్సవాల చివరి రోజు కార్యక్రమం శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగావ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా "చీఫ్ మినిస్టర్స్ కప్ (సీఎం కప్)" 5వ ఎడిషన్‌లో రాష్ట్ర స్థాయిలో పాల్గొని పతకాలు సాధించిన వరంగల్ జిల్లా క్రీడాకారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సన్మానించారు. యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు, లీడర్‌షిప్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన యూత్ పార్లమెంట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన యువతీ యువకులకు మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా పర్యాటక శాఖకు సంబంధించిన టూరిజం బ్రాండింగ్ కిట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. రాబోయే రోజుల్లో జిల్లాకు మరిన్ని పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, చారిత్రక కట్టడాలను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించడం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి టూరిజం క్లబ్‌లలో చేరి జిల్లాను పర్యాటక రంగంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి, యువజన మరియు క్రీడా వారోత్సవాల నోడల్ అధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి మరియు జిల్ టూరిజం ఇంచార్జ్ అనిల్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కోచ్‌లు, క్రీడాకారులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన దరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ప్రతినిధి మే23(విజన్ ఆంధ్ర);- వరంగల్ జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమె రామన్), ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటో గ్రాఫర్) ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన మే 25 వరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరా మెన్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వాదిస్తున్నామని తెలిపారు. ఏపీ, తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఉన్నదున్నట్లు తెలిపారు. అదేవిధంగా పబ్లిసిటీ ఆసిస్టెంట్స్ ( ఫోటోగ్రఫర్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లమా లేదా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి జర్నలిజం లో డిప్లొమా అర్హత గల వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వమన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు వరంగల్ జిల్లా పౌరసంబంధాల



అధికారి కార్యాలయంలో మే 25 సోమవారం సాయంత్రం 5:00 గంటల లోపు విద్యార్హతల జిరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు =గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు



గోదావరిఖని మే-23(విజన్ ఆంధ్ర)గోదావరిఖని టూ టౌన్ పోలీసుల విస్తృత తనిఖీలుపెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో గంజాయి విక్రయాలు, సేవనం, రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నట్లు గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు హెచ్చరించారు. శనివారం గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీ, సిర్కే చౌరస్తా, ఆటోస్టాండ్, టీ స్టాళ్లు, పాన్ షాపులు, ప్రభుత్వ హైస్కూల్ ప్రాంతం, కేకే నగర్ తదితర ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సీఐ ప్రసాదరావుతో పాటు నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ ఎం. రాజ్‌కుమార్, నార్కోటిక్ బృందం పాల్గొన్నారు. జాగిలాల సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి నార్కోటిక్ టీమ్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్ సిబ్బంది,స్థానిక పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణంలో వీఓఏల నిరవధిక సమ్మె



పాల్వంచ: తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐకేపీ వీఓఏల జేఏసీ ఆధ్వర్యంలో వీఓఏలు నిరవధిక సమ్మెకు దిగారు. శనివారం పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వీఓఏలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య మైఖరి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గ్రామాల్లో పని అంతా మాతోనే చేయించుకుంటారు.. కానీ మా బతుకుల గురించి మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అంటూ వీఓఏలు మండిపడ్డారు. మహిళా సంఘాల బలోపేతం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వరకు ప్రతి పనిలో ముందుండే తమకు కనీస గౌరవం కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ కనీస వేతనం కూడా అందక కుటుంబాలను పోషించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. వెంటనే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనురాధ, కార్యదర్శి రమేష్, జ్యోతి, సుమలత, సుజాత, మీనా, కల్పన, మౌనిక కుమారి, తార, అనూష, శైలజ, రమణ, కృష్ణవేణి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఖాజా మొహినోద్దీన్ హత్యను ఖండించిన నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెంట్ అండ్ సోషల్ జస్టిస్

### మాసబ్ ట్యాంక్‌లో కారుతో ఢీకొట్టి హత్య యత్నం ఇది న్యాయవ్యవస్థపై దాడి హైకోర్టు అడ్వకేట్ నిశాంత్ కుమార్.

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,మే 23,(విజన్ ఆంధ్ర) హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో న్యాయవాది ఖాజా మొహినోద్దీన్‌పై ప్రత్యర్థులు శనివారం జరిపిన దాడిని నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెంట్ అండ్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,హైకోర్టు అడ్వకేట్ కంచర్ల నిశాంత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఇంటి నుంచి బయటికి వచ్చిన న్యాయవాదిని దుండగులు పక్కా ప్లాన్‌తో కారుతో ఢీ కొట్టటం సీసీ కెమెరాలు దృశ్యాలు చూస్తుంటే,న్యాయవాది కోసం వేచి చూస్తున్న దుండగులు ఆయన బయటికి వచ్చిన వెంటనే అత్యంత వేగంగా కారుతో ఢీ పొట్టి అత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అని నిశాంత్ కుమార్ తప్పుపట్టారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ న్యాయవాది ఖాజా మొహినోద్దీన్ హాస్పిటల్‌లో మృతి చెందారు. న్యాయవాదిపై జరిగిన దాడి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. న్యాయవాదిపై దాడి సమాచారం తెలుసుకున్న తోటి న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాజా మొహినోద్దీన్‌ను కారుతో ఢీకొట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇది



న్యాయవ్యవస్థపైన జరిగిన దాడిగా హైకోర్టు అడ్వకేట్ నిశాంత్ కుమార్ అభివర్ణించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి వేగంగా దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదిపై జరిగిన దాడిని యావత్ లాయర్లు ఖండిస్తున్నారని తెలిపారు.

## మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### ప్రజా ప్రభుత్వ లక్ష్యాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 23..ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే 25 వ తేదీన పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన, వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం ' బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.




బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు, కల్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి,1098, 181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు. మే 27 వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, షీ టీమ్స్ సమన్వయం, కార్యాలయాల్లోూ్రూాఽ నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలన్నారు. మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు. ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి సర్టిఫికెట్లు అందజేయాలని అలాగే సూచించారు. అలాగే కొత్తగా అంగన్వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తనాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మెప్మా పీడీ స్వరూప రాణి డి ఆర్ డి ఎ, పి డి గీత, డిపిఓ జగదీశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మే 25 నుంచి 30 వరకు మహిళా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించాలి

### ,-జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాలిప్రజాపాలన

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి మే 23,(విజన్ అంధ్ర)ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయిలో మే 25న నిర్వహించే గ్రామ సంఘాల సమావేశాలకు సర్పంచులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపి లు ఇతర ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని సూచించారు. అంగన్‌వాడీలు పోషకాహార స్టాళు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మే 26న సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామ స్థాయి స్వయం సహాయక సంఘాల సభ్యులను సన్మానించాలని తెలిపారు. అలాగే వికలాంగులు, వృద్ధ మహిళలు, కిశోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలను నమోదు చేయాలని సూచించారు. కిశోర బాలికల సంఘాలకు బ్యాంకు ఖాతాల ప్రారంభానికి బ్యాంకు అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. అదే రోజు కిశోర బాలికల కోసం "స్నేహ చిల్డ్రన్స్ పార్లమెంట్" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా సమాఖ్యలు, మండల సమాఖ్యల కోసం రుణ మేళాలు నిర్వహించి బ్యాంకు లింకేజీలు కల్పించనున్నట్లు చెప్పారు. మే 28న కొత్త గ్రామ సంఘ భవనాలు, ఆహార ధాన్య నిల్వ భవనాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తి అయిన గ్రామ సంఘ భవనాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. భూత్పూర్, చిన్నచింతకుంట, దేవరకద్ర, మహబూబ్‌నగర్ మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మిగిలిన స్వయం సహాయక సంఘ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడంతో పాటు మహిళా సమాఖ్యలకు కేటాయించిన కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మే 29న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తల కోసం ఇంక్యుబేటర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు




పేర్కొన్నారు. మే 30న అంగన్‌వాడీ పాఠశాలల్లో నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. మహిళా సంక్షేమ వారోత్సవాల్లో ఆరోగ్య, విద్య, సంక్షేమ, సెర్ప్, ఎ.పి.ఎం లు తదితర అన్ని శాఖలు అధికారులు పరస్పర సమన్వయంతో పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లి"జల్ సంచయ్ జల్ భాగీదారి" (జీజేడీ) కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పెర్కొలేషన్ ట్యాంకులు, మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పోట్లు, ఫిల్టర్ ఛానెల్స్, వంటి నీటి సంరక్షణ నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను మే 31లోగా జీజేడీ యాప్‌లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన నీటి సంరక్షణ నిర్మాణాలను అటవీ, వ్యవసాయ, భూగర్భ జలాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, సాగునీటి, ఉద్యానవన, మిషన్ భగీరథ తదితర శాఖలు గుర్తించి జీజేడీ 2.0 యాప్‌లో నమోదు చేయాలని సూచించారు.
ఈ వివరాల ఆధారంగా ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలకు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి ఓ నరసింహులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోట్ల విలువైన భూమిని ప్రభుత్వ ఆసుపత్రికి గిఫ్ట్ డీడ్..

సదాశివపేట: కోట్ల విలువైన ఆస్తి... రూపాయి ఆశించకుండా సమాజం కోసం ఇచ్చేయాలంటే ఎంతటి ఉదార స్వభావం ఉండాలి? తరాలు మారినా, తాము నమ్మిన సేవ నిరంతరం కొనసాగాలని ఆశించే గొప్ప మనసు అది. అలాంటి ఒక అరుదైన, ఆదర్శవంతమైన సంఘటన మన సంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసింది. సంగారెడ్డి జిల్లా సదాశివాపేట మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి కుటుంబం సమాజ సేవలో తమదైన ముద్ర వేసుకుంది. దాదాపు 65 సంవత్సరాల క్రితమే... గ్రామంలో పేద ప్రజల వైద్య అవసరాల కోసం వీరి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ఎకరా భూమిని దానం చేశారు. తాతల కాలం నాటి ఆ నమ్మకాన్ని, ఆశయాన్ని నేటి తరం కూడా అంతే బాధ్యతగా ముందుకు తీసుకెళ్లింది.

## ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం.. ఈత చెట్లకు నిప్పు

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెం గ్రామంలో ఇటీవల నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనిలో నిర్లక్ష్యపు ధోరణి అలుముకుంది. కాలువల మరమ్మతుల కింద చేపడుతున్న పనుల్లో కూలీలు పెరిగిన కంపచెట్లు తొలగించకుండా, చెట్లకు నిప్పు పెట్టి కాల్చుతున్నారు. ఈ తరుణంలోనే గౌడ కులస్తులకు జీవన ఉపాధి కల్పించేందుకు కాలువ గట్లకు ఇరువైపులా నాటిన ఈత చెట్లకు ఆ మంటలు అంటుకున్నాయి. దీంతో ఈతచెట్లు కాలి బూడిద అవుతున్నాయి. జీవనోపాధి కల్పించే ఈత చెట్లు మంటలకు కాలుతుండడంతో గీత కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం నిర్వహణ



కొత్తగూడెం బ్యూరో మే 24(విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను వినియోగించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. భరత్ మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను, ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన విత్తన రకాలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న డబ్ల్యూ జి ఎల్ 44 (సిద్ధి), కె ఎన్ ఎమ్ 1638 రకాల విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ విధానంలో ఇంటి వద్దే కూరగాయలు పండించుకోవాలని కోరారు. ఒకే రకమైన పంటల సాగు రైతులకు గిట్టుబాటు కావడం లేదని, అందువల్ల ఆయిల్ పామ్, మునగ, తీగజాతి కూరగాయల సాగు ద్వారా పంట మార్పిడి పాటిస్తే సుస్థిర ఆదాయంతో పాటు నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని వివరించారు. 3 ఇంక్లైన్ సర్పంచ్ ఈసం ప్రవళిక మాట్లాడుతూ రైతులు కృషి విజ్ఞాన కేంద్రం సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది రైతులు పాల్గొన్నారు

# పేద విద్యార్థినిలకు సైకిళ్లు వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ

## -లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం





కొత్తగూడెం బ్యూరో మే 24(విజన్ ఆంధ్ర)లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో శనివారం రామవరం, సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని తెలంగాణ శెట్టిబలిజ సంఘ భవనంలో పేద విద్యార్థినిలకు సైకిళ్లు, వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ మదన్ మోహన్ రేపాల హాజరై లబ్ధిదారులకు సైకిళ్లు, ట్రైసైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని, వికలాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎఫ్ వి డి జి ఎలెక్ట్ సతీష్ కుమార్ కోడే, ఎస్ వి డి జి ఎలెక్ట్ వెంకటేశ్వర రావు గుడిపురి, ఖమ్మం జిల్లా నుండి లీడ్ ఫోర్స్ గోపాల్ రెడ్డి పోరెడ్డి పాల్గొని సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొక్క శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి సహాయం అందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ట్రెజరర్ పగడాల నగేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.
కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ సత్యనారాయణ, ఆర్ సి లయన్ ఎస్. సత్యనారాయణ, డి సి లయన్ రాయల శాంతయ్య, లయన్ మండల రాజేశ్వరరావు, లయన్ జె.బి. మోహన్, లయన్ సాక్రు, లయన్ డి. బాబురావు, లయన్ టి. శరత్ బాబు, లయన్ బిట్టు గోవర్ధన్‌లయన్ డాక్టర్ బాలయ్య, లయన్ డాక్టర్ రాఘవ రెడ్డి, లయన్ లక్ష్మీనారాయణ వెంపటి, లయన్ మురళీధర్ రావు మోత్కూరి, లయన్ డాక్టర్ మురళీకృష్ణ కాపా, లయన్ కృష్ణారావు దారా, లయన్ కోటేశ్వరరావు అమృతపల్లి, జి ఎ టి కోఆర్డినేటర్ల తో పాటు పలువురు లయన్ మిత్రులు పాల్గొన్నారు. పేద విద్యార్థినిలకు సైకిళ్లు అందించడం వల్ల వారు విద్యాభ్యాసానికి సులభంగా పాఠశాలలకు వెళ్లే అవకాశం కలుగుతుందని, వికలాంగులకు ట్రైసైకిళ్లు అందించడం ద్వారా వారి దైనందిన జీవితంలో కొంత సౌలభ్యం ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడి

## జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాష



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాష ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో పేకాట స్థావరాలపైన ఆకస్మిక దాడి నిర్వహించారు. పరిగి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఒక భవనంపై కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం ఈ దాడి చేపట్టింది. ఈ దాడిలో పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 31,450 ల నగదు, పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం వెంటనే పరిగి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాష తెలిపారు.

# పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అభినందన సభను జయప్రదం చేయండి

## జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకి ప్రత్యేక ఆహ్వానము.

## మండల అధ్యక్షులు మాలవకు మంగీలాల్



జూలూరుపాడు మే 24 (విజన్ ఆంధ్ర )ఖమ్మం పట్టణంలో 24 మే 2026 ఆదివారం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు సుడా చైర్మన్ గా నియమితులైన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా రథసారథులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్ర మార్క ,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ,ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు వాకటి శ్రీ హరి , వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రామదాసు నాయక్ , సత్తుపల్లి నియోజకవర్గ శాసనస భ్యురాలు మట్ట రాగమాయి దయానంద్ పాల్గొంటారు .కావున జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు బిఎల్ఎలు సర్పంచ్లు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ హోదాలో కలిగిన నాయకులు ప్రతి ఒక్కళ్ళు పాల్గొనవలసింది గా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోతు మంగీలాల్ కోరారు.

# ఉర్సు చెరువు బండ్ సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్లు



జీడబ్ల్యూఎంసీ, మే 23, (విజన్ ఆంధ్ర) హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉర్సుగుట్ట • రంగసముద్రం చెరువు బండ్ సుందరీకరణ మరియు అభివృద్ధి పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్లు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. అదేవిధంగా చెరువు బండ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఇంజినీర్ సంతోష్ బాబు, సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్పీఎంలో గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## ప్రతి కార్మికుడికి రూ.10 వేల అడహాక్ పేమెంట్ చెల్లించాలి

### భూపాల్ సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ (సీఐటీయూ) వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్..



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 23..విజన్ ఆంధ్రసిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు యూనియన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా ఎస్పీఎం గేటు ముందు జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ (సీఐటీయూ) వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తెలిపారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ, గుర్తింపు యూనియన్ ఎన్నికలు లేకపోవడం వల్ల కార్మికుల న్యాయమైన అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పోతున్నాయని అన్నారు. ఎన్నికల నిర్వహణను అడ్డుకునేందుకు ఎస్పీఎం యాజమాన్యం హైకోర్టులో కేసు వేయడం సరైన విధానం కాదని విమర్శించారు. ఇప్పటికైనా ఎస్పీఎం యాజమాన్యం బేషరతుగా హైకోర్టులో వేసిన కేసును వెనక్కి తీసుకొని గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించడానికి సహకరించాలని, గెలిచిన యూనియన్‌తో కొత్త అగ్రిమెంట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ప్రతి కార్మికుడికి ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రతినెల రూ.10 వేల అడహాక్ పేమెంట్ చెల్లించాలని కోరారు. రాష్ట్రంలోని అనేక పరిశ్రమల్లో 2026 సంవత్సరంలోనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించారని, కానీ ఎస్పీఎంలో మాత్రమే లేబర్ కోడ్లను అడ్డం పెట్టుకొని ఎన్నికలను నిలిపివేయడం సరైంది కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లు తీసుకొచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వాటిని నోటిఫై చేయలేదని, రూల్స్ కూడా రూపొందించలేదని తెలిపారు. అందువల్ల ప్రస్తుతం తెలంగాణలో లేబర్ కోడ్లు అమల్లో లేవని, అయినప్పటికీ వాటిని సాకుగా చూపించి ఎన్నికలు అడ్డుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఏ యూనియన్ ముందుకు రాని సమయంలో వర్క్ కమిటీగా కార్మికుల సమస్యలపై పనిచేశామని తెలిపారు. ఇప్పుడు గుర్తింపు ఎన్నికల డిమాండ్ ముందుకు వచ్చిన నేపథ్యంలో అన్ని సమస్యల పరిష్కారానికి మూలం గుర్తింపు ఎన్నికలేనని, వాటి కోసం దేనికైనా సిద్ధంగా ఉంటామని అన్నారు. గత అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసిందని, కొత్త అగ్రిమెంట్ జరిగే వరకు ప్రతి కార్మికుడికి రూ.10 వేల అడహాక్ పేమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ కూశన రాజన్న, ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, మొగిలి వెంకటేష్, సహాయ కార్యదర్శి గడమల్ల మహేష్, యూనియన్ నాయకులు విజయ్, నబిబాయి, జానీ, మైబూబ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. త్రివేణి, జిల్లా కార్యదర్శి జె. రాజేందర్, కృష్ణమాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనుకోటలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలు

## సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన యోధుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ కోటూరి మానవతారాయ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 23(విజన్ ఆంధ్ర):తొలి తెలుగు దళిత కిరణం, సంగమాన్యుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను మానుకోటలోని స్థానిక లయన్స్ క్లబ్‌లో తెలంగాణ మల్ల యోధుల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సంఘాల నాయకులు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ శ్రీ కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ సంగమాన్యుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ గారు కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, దళిత బహుజన సమాజానికి ఆత్మగౌరవాన్ని నేర్పిన మహోన్నత సామాజిక విప్లవకారుడని అన్నారు. నిజాం పాలనలోనే అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలపై పోరాటం ప్రారంభించి అణగారిన వర్గాల్లో చైతన్య జ్యోతిని వెలిగించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. ఆది హిందూ ఉద్యమం ద్వారా దళితులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తీసుకురావడానికి వర్మ గారు విశేషంగా కృషి చేశారని తెలిపారు. "చదువులేని సమాజం ఎప్పటికీ బానిసత్వంలోనే ఉంటుంది" అనే భావనతో పేద పిల్లల కోసం పాఠశాలలు స్థాపించి వేలాది మందికి విద్య అందించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. సమాజ మార్పు కోసం విద్య, చైతన్యం, సంఘటిత శక్తి అవసరమని చాలా సంవత్సరాల క్రితమే భాగ్యరెడ్డి వర్మ ప్రజలకు తెలియజేశారని పేర్కొన్నారు. భాగ్యరెడ్డి వర్మ మహిళా విద్య, బాల్య వివాహాల నిర్మూలన, మద్యపాన నిషేధం వంటి సామాజిక సంస్కరణల కోసం కూడా పోరాడారని మానవతారాయ్ గుర్తుచేశారు. నేటి యువత సోషల్ మీడియా, రాజకీయాలకే పరిమితం కాకుండా మహనీయుల చరిత్రను అధ్యయనం చేసి సమాజానికి ఉపయోగపడే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క మల్లయోధుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ గారు సమాజం కోసం చేసిన మహత్తర కృషిని తప్పనిసరిగా తెలుసుకోవాలని అన్నారు. దళిత, బహుజన సమాజంలో ఆత్మగౌరవం, విద్యా చైతన్యం, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటాన్ని భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బహుజన కుటుంబానికి భాగ్యరెడ్డి వర్మ చరిత్ర, ఆశయాలు, సేవలను తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు. మహనీయుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సమాజంలో చైతన్యం పెరుగుతుందని, హైదరాబాద్ నేలపై భాగ్యరెడ్డి వర్మ వెలిగించిన ఆత్మగౌరవ ఉద్యమ జ్యోతి నేటికీ తెలంగాణ యువతకు మార్గదర్శకమని యువత భాగ్యరెడ్డి వర్మ చూపిన మార్గంలో నడిచి సామాజిక మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ మల్ల యోధుల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ గారు దళిత, బహుజన సమాజ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదరి భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు "శ్రీ మాదరి భాగ్యరెడ్డి వర్మ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్"గా నామకరణం చేయాలని కోరారు. హైదరాబాద్ • సికింద్రాబాద్ నగరాల్లో సామాజిక చైతన్య జ్యోతిని వెలిగించిన మహనీయుని పేరును చారిత్రాత్మక రైల్వే స్టేషన్‌కు పెట్టడం ద్వారా భావితరాలకు ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. భారతదేశ దళితోద్యమానికి, సామాజిక న్యాయ సాధనకు, విద్యా చైతన్యానికి విశిష్ట సేవలు అందించిన మాదరి భాగ్యరెడ్డి వర్మ కి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ప్రకటించాలని డాక్టర్ నాగరాజు డిమాండ్ చేశారు. భాగ్యరెడ్డి వర్మ సేవలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాల్సిన అవసరం ఉందన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ మల్ల యోధుల సమితి ప్రధాన కార్యదర్శి మందడి ఇజ్రాయిల్ , కోశాధికారి బల్లెం శ్రీనివాస్,బద్దెపూరి వెంకటయ్య, నీరుడు సామెల్ ముల్సూర్, సూర్నపు ముత్తయ్య, జంగం రామ నర్సయ్య , పాల్ , మంద సురేష్, గోపి, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ ప్రతిభ గుర్తింపుకు యువజన క్రీడా వారోత్సవాలు




హైదరాబాద్, మే 23 (విజన్ ఆంధ్ర) : యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎండీ, కమిషనర్ యూత్ సర్వీసెస్ డాక్టర్ ఏ.సోనీ బాలాదేవితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన యువతకు నియామక పత్రాలను అందజేయడంతో పాటు, మే 21న నిర్వహించిన స్పోర్ట్స్ డే పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు ప్రదానం చేశారు. అలాగే 6 రోజులపాటు నిర్వహించిన వివిధ క్రీడా, సాంస్కృతిక, యువజన కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సేవల శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్, స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ భాషా, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, డీట్ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, టాస్క్ సీఈవో నితిన్ రెడ్డి పాల్గొన్నారు.


# మొక్కజొన్న వ్యర్థాలకు నిప్పు.. రెండెకరాల జామాయిల్ తోట దగ్ధం



బయ్యారం: మండల కేంద్రంలోని కాకతీయ నగర్ కాలనీలో పక్కన ఉన్న వ్యవసాయ మొక్కజొన్న వ్యర్థాలకు శనివారం రైతు నిప్పు పెట్టాడు. దీంతో పక్కనే ఉన్న చల్లగుండ్ల వెంకట నారాయణ జామాయిల్ తోటకు నిప్పు అంటుకుని 2 ఎకరాలు జామాయిల్ తోట దగ్ధమైనట్లు కాలనీ వాసులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు ఎంత చెబుతున్నా.. రైతులు పెడచెవిన పెడుతూ అగ్ని ప్రమాదాలకు కారణం అవుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

# ఉపాధిహామీకూలీలసంఖ్య పెంచకపోతేకఠినచర్యలు

## ఉపాధికూలీలకుకనీస సౌకర్యాలుఏర్పాటుచేయాలి



నారాయణపేట బ్యూరో , మే 23 ( విశాలాంధ్ర) ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచకపోతే కఠిన చర్యలు తప్పవని నారాయణపేట కలెక్టర్ సిహెచ్ ప్రియాంక హెచ్చరించారు. ఉపాధి హామీ ఏపీఓ నిర్లక్ష్యంవల్ల కూలీలు పనులకు రావడంలేదని కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్ర సమీపంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులనుఉదయం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఊట్కూర్ సమీపంలో చేపడుతున్న ఫీడర్ ఛానెల్ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ ఉపాధి కూలీలతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా కూలీలు ఉదయం 5:30 వరకు పనికి రావాలని, ఎండ తీవ్రత పెరిగే లోపు మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్లవచ్చని కూలీలకు ఆమె సూచించారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు కనీస వసతి సదుపాయాలు కల్పించాలని, తాగునీరు తరచూ తీసుకునేలా కూలీలకు చెప్పాలని ఏ పీ వో కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఊట్కూర్ పెద్ద గ్రామ పంచాయతీ అని, ఉపాధి హామీ పనికి కనీసం 150 మంది అయినా ఉండాలని ఏ. పీ.వో ను ఆదేశించారు. మండలంలోని వల్లంపల్లి, బిజ్వార్, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో ఉపాధి పనులలో కూలీల సంఖ్య చాలా తక్కువ ఉందని, సోమవారం నుంచి కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ కు సూచించారు. ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్యా వివరాల రోజువారీ నివేదికను తనకు పంపించాలని కలెక్టర్ డిఆర్డిఏ వెంకట్ రాములు ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఊట్కూర్ మండల కేంద్రానికి మొదటిసారి రావడంతో సర్పంచ్ ఎం. రేణుకభరత్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ రేణుకా భరత్, ఉప సర్పంచ్ రమేష్, ఎంపీవో బాలాజీ,ఏ పీవో లక్ష్మీ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంట్ శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో బెల్ట్ షాపులు బంద్

కొమురవెల్లి: రోజు రోజుకు బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. కొమురవెల్లిలో గల్లీకో బెల్ట్ షాపు కావడంతో మద్యం ప్రియులు ఉదయం నుంచే మత్తులో తుగుతు న్నారు. మద్యం ప్రియుల అవసరాలను బెల్ట్ షాపు నిర్వాహకులు ఆసరాగా చేసుకొని ఇష్టం వచ్చినట్లు డబ్బులు దండుకుంటున్నారు. ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా బహిరంగం గానేఅధికారులపై మండిపడ్డాడు. ప్రజల ఆరోగ్యంతో పాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, ప్రజావాణిలో కలెక్టర్లకు వినతులు చూశాం. బెల్ట్ షాపులను అరికట్టాలనే ఉద్దేశంతో శనివారం కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి పద్మ, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కరుణాకర్, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు ముత్యం స్వప్న, మహాదేవుని శేషు, గజ్జె వెంకటేష్, కడమంచి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా ఇండ్ల గణన పూర్తి చేయాలి

**- ఒక్క ఇల్లు కూడా మిస్ కావొద్దు..**
**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**




వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 23 (విజన్ ఆంధ్ర): జనగణన 2027 లో భాగంగా ఒక్క ఇంటిని కూడా మిస్ చేయకుండా ఇండ్ల గణన ప్రక్రియ నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెన్సస్2027 ఇండ్ల గణన ప్రక్రియ పై ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఛార్జ్ అధికారులు అందరూ ఎన్యుమరేటర్లతో సమన్వయం చేసుకుంటూ ఇండ్ల గణన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, సర్వే ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇండ్ల గణన ప్రక్రియలో ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఇండ్ల గణన ఆపరేషన్‌ను జూన్ 9వ తేదీ లోగా పూర్తి చేయాలని సూచించారు. సెన్సస్ ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన కార్యక్రమమని, అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, సైన్స్ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి


**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 23 (విజన్ ఆంధ్ర) : వర్ష సూచన నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే వీపనగండ్ల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలను, తూకం ప్రక్రియను పరిశీలించి అధికారులకు, రవాణా కాంట్రాక్టర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షం పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచి, ధాన్యం రాశులపై కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేందుకు తగినన్ని లారీలను, వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని వాహన కాంట్రాక్టర్లను గట్టిగా ఆదేశించారు. రవాణాలో ఎలాంటి ఆలస్యాన్ని సహించేది లేదన్నారు. వీపనగండ్ల గోదామును పరిశీలించిన ఆయన, వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గోదాముకు వచ్చే వాహనాలకు క్రమపద్ధతిలో టోకెన్లు జారీ చేసి, టోకెన్ నంబర్ల ప్రకారమే అన్‌లోడింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. గోదాముల్లో ధాన్యపు బస్తాల అన్‌లోడింగ్, స్టాకింగ్ పనుల కోసం అవసరమైన సంఖ్యలో హమాలీలను (కార్మికులను) మరియు అవసరమైన ఇతర పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని గోదాము నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల మే 23(విజన్ ఆంధ్ర) : జిల్లావ్యాప్తంగా ఉన్న రెవెన్యూ గ్రామాలలో మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్, రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గద్వాలలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూభారతి, ఐజీఆర్ఎస్ అప్డేషన్లను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

# సమ్మర్ క్యాంపు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సందర్శన

**- పోలీస్ స్టేషన్ విధులు నిర్వహణపై అవగాహన**
**- ఎఫ్ఐఆర్, నోటిస్ బోర్డ్, లాకప్, కమ్యూనికేషన్, జీడి తదితర వాటిపై అవగాహన కార్యక్రమం.**
**- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు.**
**- అవగాహన కల్పించిన టూ టౌన్ ఎస్ఐ ప్రణయ్ కుమార్.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా లోనే మొట్టమొదటిసారిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సమ్మర్ క్యాంప్ దిగ్విజయంగా కొనసాగుతుంది, అందులో భాగంగానే శనివారం ఉదయం స్థానిక ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను సమ్మర్ క్యాంపు విద్యార్థులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నిర్వాహణపై సవివరంగా అవగాహన కల్పించారు, టూ టౌన్ ఎస్సై ప్రణయ్ కుమార్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పట్ల ఉండే భయాన్ని తొలగించేందుకు అన్యాయం జరిగినప్పుడు నిర్భయంగా, ప్రజలు పోలీసులను సంప్రదించాలని చిన్ననాటి నుండే ప్రోత్సాహం కల్పించేందుకు చిన్నారులకు పోలీస్ స్టేషన్ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్లో ప్రతిరోజు జరిగే కార్యక్రమాలు కేసులపట్ల వివరాలు ఎఫ్ఐఆర్, జనరల్ డైరీ, లాకప్, కేసుల వివరాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఫిర్యాదుల స్వీకరణ, డయల్ హండ్రెడ్, బ్లూ కోర్ట్, పెట్రోలింగ్, బీట్ సిస్టం, ఇన్వెస్టిగేషన్ లాంటి వాటిలో చిన్నారులకు సాధారణ అవగాహన కల్పించడం జరిగింది. అన్యాయం జరిగినప్పుడు నిర్భయంగా ఎదిరించాలని చట్ట ప్రకారం నడుచుకోవాలనే విషయాన్ని చిన్నారులకు సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలు పెంచుకుని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు**



నిర్మల్ జిల్లా, మే 23,(విజన్ ఆంధ్ర); ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగ సాధనపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని, లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 40 మంది అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నియామక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జాతీయ స్థాయి యువ దినోత్సవాల్లో పాల్గొన్న 'పాటె మా ప్రాణం' సంగీత అకాడమీ కళాకారులను, జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ ఏడీ నరసింహారెడ్డి, ఐటీఐ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారం, ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై కళ్లు తెరవాల్సిందెవరు?




గండిపేట మే 23 (విజన్ ఆంధ్ర) : తెలంగాణలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందంటే చాలు, సగటు మధ్యతరగతి తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. పుస్తకాలు, యూనిఫారాలు, వ్యాన్ ఫీజులు... వీటన్నింటికీ మించి ఆకాశాన్ని తాకుతున్న ట్యూషన్ ఫీజులు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. ఒకప్పుడు సమాజ సేవగా, పవిత్రమైన విధిగా సాగిన విద్య, నేడు అత్యంత లాభదాయకమైన 'కార్పొరేట్ వ్యాపారం'గా రూపాంతరం చెందింది. ఈ విద్యా దోపిడీకి అడ్డుకట్ట పడేదెప్పుడు? నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం, బ్రాండ్ల వెనుక పరిగెడుతున్న తల్లిదండ్రులు ఎప్పుడు కళ్లు తెరుస్తారు?

**తల్లిదండ్రుల భ్రమలు – కార్పొరేట్ మాయాజాలం**

ముందుగా తల్లిదండ్రులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. "ఎక్కువ ఫీజు కడితేనే నాణ్యమైన చదువు వస్తుంది", "ఏసీ క్లాస్ రూములు, ఇంటర్నేషనల్ సిలబస్ ఉంటేనే మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది" అనే ఒక రకమైన సామాజిక భ్రమలో తల్లిదండ్రులు బతుకుతున్నారు. ఒకటవ తరగతి చదివే పిల్లవాడికి కూడా ఐఐటీ, నీట్ ఫౌండేషన్ అంటూ వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తుంటే, అది తమ పిల్లల మేధస్సుకు మంచిదని నమ్ముతూ అప్పులు చేసి మరీ ఫీజులు చెల్లిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు కేవలం ఏసీ రూములు, రంగురంగుల భవనాలను చూపిస్తూ విద్యా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నాయి. తమ పిల్లల ప్రగతికి పాఠశాల ఫీజుల పరిమాణానికి ఎలాంటి సంబంధం లేదని తల్లిదండ్రులు గ్రహించాలి. విద్యాసంస్థలను కేవలం బ్రాండ్ల రూపంలో చూడటం మానేసి, ప్రశ్నించడం నేర్చుకోనంత కాలం ఈ ఫీజుల దోపిడీ ఇలాగే కొనసాగుతుంది.

**ప్రభుత్వ ఉదాసీనత: పాలకుల కళ్లు కప్పిన విద్యా లాబీ!**

ఫీజుల నియంత్రణ విషయంలో తెలంగాణ ప్రభుత్వ తీరు అత్యంత నిరాశాజనకంగా ఉంది. గతంలో ఏర్పాటైన ప్రొఫెసర్ తిరుపతి రావు కమిటీ వంటి అనేక కమిటీల నివేదికలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. పొరుగు రాష్ట్రాలు కొన్ని ఫీజుల నియంత్రణకు చట్టాలు తెస్తుంటే, మన రాష్ట్రంలో మాత్రం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల లాబీయింగ్‌కు ప్రభుత్వం తలొగ్గుతోందా అనే అనుమానం కలగక మానదు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, వాటిని బలోపేతం చేయడంలో పాలకులు విఫలం కావడం వల్లే ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యా హక్కు చట్టం (RTE) ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో కేటాయించాల్సిన 25 శాతం సీట్ల నిబంధనను పటిష్టంగా అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ప్రతి ఏటా ఫీజులను 10 నుంచి 20 శాతం పెంచుకుంటూ పోతున్నా, వాటి ఆడిటింగ్ నిర్వహించే నాథుడే కరువయ్యాడు. ఇకనైనా ప్రభుత్వం నిద్ర మత్తు వదిలి ఒక బలమైన "ఫీజుల నియంత్రణ చట్టాన్ని" తీసుకురావాలి. ప్రతి పాఠశాల విద్య హక్కు చట్టం వివరాలు, తమ విద్యార్థుల ఫీజుల వివరాలను, ఉపాధ్యాయుల జీతాలను పారదర్శకంగా వెబ్‌సైట్‌లో ఉంచేలా కఠిన నిబంధనలు అమలు చేయాలి. తల్లిదండ్రులు కూడా కేవలం వాట్సాప్ గ్రూపులకే పరిమితం కాకుండా, 'తల్లిదండ్రుల సంఘాల' ద్వారా సంఘటితమై పాఠశాల యాజమాన్యాలను, ప్రభుత్వాన్ని నిలదీయాలి. విద్య అనేది వ్యాపార వస్తువు కాదు, అది ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు. ఈ హక్కును వ్యాపారుల పాలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అటు ప్రభుత్వానిది, ఇటు సమాజానిది.

# యువత లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి

**- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్**




గద్వాల మే 23 (విజన్ ఆంధ్ర) : యువత తమ లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న యూత్ వీక్ సెలబ్రేషన్స్ లో చివరి రోజు శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏ దేశానికైనా యువతే గొప్ప సంపదని, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. స్వామి వివేకానంద ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత దేశానికి అవసరమని పేర్కొన్నట్లు తెలిపారు. కొంతమంది యువత ఇటీవల డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలై తమ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రంగంలో రాణించాలన్న పట్టుదల అవసరమని, అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ యూత్ వీక్ సెలబ్రేషన్స్ ద్వారా యువత స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం యూత్ వీక్ లో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులను అందజేశారు. అలాగే ఫోటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన అయ్యప్ప, రాఘవేంద్ర, విక్రమ్ లకు వరుసగా రూ. 5000, రూ. 3000, రూ. 2000 నగదు బహుమతులను, ప్రశంశాపత్రాలను అందజేశారు. ఇటీవల వివిధ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైన చిన్నారులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, డిపిఆర్ఓ ఆరిఫుద్దిన్, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# బాలశక్తి అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**- డిడబ్ల్యూఓ సునంద**

గద్వాల మే 23 (విజన్ ఆంధ్ర) : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అందజేసే ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలశక్తి అవార్డులకు అర్హులైన 5 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు బాల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిడబ్ల్యూఓ సునంద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధైర్య సాహసాలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అర్హులైన బాలబాలికలు ఆన్లైన్ ద్వారా తేదీ : 31.8.2026 లోగా హ్ట్ట్ప్స్://ఆవార్డ్స్.గోవ్.ఇన్ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**- జిల్లాలో 'టూరిజం కిట్' ఆవిష్కరణ**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (విజన్ ఆంధ్ర) ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పర్యాటక రంగాన్ని మరింతగా ప్రమోట్ చేసేందుకు సిద్ధం చేసిన ప్రత్యేక 'టూరిజం కిట్'ను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటక ప్రాంతాల విశిష్టతను చాటిచెప్పేలా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ కిట్‌ను అత్యంత ఆకర్షణీయంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. పర్యాటక రంగానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో రూపొందించిన జిల్లా టూరిజం బుక్, పెన్ను, పేపర్ వెయిట్, కీ చైన్‌లతో పాటు టీ కప్పులపై ఉపయోగించే ప్రత్యేక కవర్లను ఈ కిట్ లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పర్యాటక శాఖాధికారి రవికుమార్, డిఆర్డిఓ రవీందర్, డిఎంహెచ్ఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులోనూ అక్రమ రవాణాలను పూర్తిగా అరికట్టాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**- గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలి**
**- డయల్ హండ్రెడ్, షి టీం, పోలీస్ అక్క, సైబర్ క్రైమ్ లపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**
**- గుడుంబా, గంజాయి, అసంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి.**
**- విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి.**
**- గాదిగూడ పోలీస్ స్టేషన్ పరిశీలన.**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (విజన్ ఆంధ్ర) మహారాష్ట్ర సరిహద్దు నుండి అక్రమ రవాణా జరగకుండా పూర్తిగా అడ్డుకట్ట వేయగలరని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం గాదిగూడ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా ఎస్ఐ రమ్య పూలమొక్క అందజేసి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. పోలీసు ప్రతి ఒక్కరూ సక్రమమైన యూనిఫామ్ ధరించాలని, విధులలో నీతి నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు గుండా పశువులు, రాయితీ బియ్యం, గుడుంబా, గంజాయి తరలకుండా చర్యలు చేపట్టాలని, మండల పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు వాటి వల్ల కలుగు అనార్థాలపై ప్రజలకు సవివరంగా తెలియజేసి చైతన్య పరచాలని తెలిపారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని, సిబ్బంది విధుల పై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలని, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ ను పరిశీలించి బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. స్టేషన్లో పెండింగ్లో ఉన్న రికార్డులు త్వరితగతిన పూర్తి చేసి ఛార్జ్ షీటు దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే, ఎస్ఐ రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో శనివారం కలెక్టర్.... క్యాంపు ఆఫీస్ నుండి జిల్లాలో జొన్నల కొనుగోళ్ల ప్రక్రియ, రవాణా ఏర్పాట్లపై ఆయన అత్యవసర గూగుల్ మీట్ నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ, జొన్నల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన రవాణా సదుపాయాలు, గిడ్డంగుల ఏర్పాట్లను పక్కాగా పర్యవేక్షించాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ గూగుల్ మీట్ లో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్.చిత్రు, జెడ్పీ సీఈఓ రవి, డీఆర్‌డీఓ రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి , మార్క్‌ఫెడ్ డీఎం మహేష్ కుమార్, మార్కెటింగ్ ఏడీ గజానన్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, డీసీఎస్ఓ నందిని, సివిల్ సప్లైస్ డీఎం సుధారాణి, డీసీఓ, పిన్ పాయింట్ అధికారులు, ఎంపీడీఓలు, మండల వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి

**- ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్**
**- ఫామ్ 1,2,3,4 అప్డేషన్ త్వరితగతిన చేపట్టాలి**

నిజామాబాద్, మే 23 :( విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మరియు రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్. పాల్గొన్నారు.



## జన గణనకు అందరూ సహకరించాలి

**- జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ శేరిలింగంపల్లి జోన్‌లి**



శేరిలింగంపల్లి. మే 23:( విజన్ ఆంధ్ర) : ఈ రోజు సెంట్రల్ సెన్సస్ బృందంతో పాటు జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్ మరియు డిప్యూటీ కమిషనర్, శేరిలింగంపల్లి, కలిసి ఖాజాగూడలోని జైన్స్ కార్టన్ క్రీక్ అపార్ట్‌మెంట్‌ను సందర్శించారు. జరుగుతున్న జనగణన కార్యకలాపాలను సమీక్షించి, క్షేత్రస్థాయి ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. జనగణన విజయవంతంగా అమలు కావడానికి ఖచ్చితమైన, పారదర్శకమైన, సమగ్రమైన డేటా సేకరణ ఆవశ్యకతను ఈ సందర్భంగా అధికారులు నొక్కి చెప్పారు. ఇంటింటి సర్వేలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడి, ఎదురవుతున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ జనగణన ప్రక్రియలో సహకరించి, సరైన సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం ,ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది

**- ఆరోగ్య శేరిలింగంపల్లి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం**

**- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**






శేరిలింగంపల్లి.మే:( 23 విజన్ ఆంధ్ర) : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీ లో రూ.23 లక్షల రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మరియు పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలు ను మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మెన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణ సాయి కాలనీ లో ఈ రోజు ఓపెన్ జిమ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఓపెన్ జిమ్ ద్వారా ఉదయం ,సాయంత్రం వాకింగ్ కు వచ్చే పిల్లలు ,పెద్దలు , వృద్ధులు జిమ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని, కాలనీ వాసులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రగతి ప్రణాళిక లో భాగంగా యువతకు ఉపాధి

*25 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.*



ములుగు మే 23; విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాకు చెందిన 25 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. యువజన & క్రీడా వారోత్సవాలను పురస్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ములుగు టాస్క్ సెంటర్‌లో "ఉద్యోగ సాధన ప్రతిభకు అవకాశాల అనుసంధానం" అనే అంశంపై శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో ఈనెల 8వ తేదీన వరంగల్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికైన ములుగు జిల్లా అభ్యర్థులకు ఆర్డర్ కాపీలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన & క్రీడల అధికారి బి.రామ్ మోహన్, టాస్క్ మేనేజర్ మురళీకృష్ణ, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగాలు సాధించిన యువత తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు .




ములుగు మే 23, విజన్ ఆంధ్ర ప్రతినిధి : శనివారం :ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామపంచాయతీ కోయగూడెం లోని జిల్లా పరిషత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించి పలు వివరాలపై ఆరా తీశారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించే ప్రతిపాదన దృష్ట్యా గురుకుల విద్యార్థులకు హాస్టల్ వసతి, అదనపు తరగతి గదుల కల్పన, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా భుజంగరావు బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్, మే 23 :( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా వి.భుజంగరావు నియమితులు అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నియామక ఉత్తర్వులు వెలువరించగా, శనివారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ కు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ భుజంగరావును వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జలసంచయ్ జనభాగీదారి 2.0‘ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**- సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో రెండవ విడత 'జలసంచయ్ జనభాగీదారి 2.0‘ కార్యక్రమం అధికారులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం నుండి సంబంధిత శాఖల అధికారులతో 'జలసంచయ్ జనభాగీదారి 2.0‘ కార్యక్రమంపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది నిర్వహించిన జలశక్తి 'జలసంచయ్ జనభాగీదారి 1.0 లో దక్షిణ భారతదేశంలోని జిల్లాలన్నింటిలోనూ అదిలాబాద్ జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందని, అదే స్ఫూర్తితో ఈసారి కూడా జిల్లాలో సాధించిన మంచి ప్రగతిని చూపిస్తూ, పోర్టల్‌లో ఫోటోలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 'జలసంచయ్ జనభాగీదారి 2.0‘ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపాలిటీ, అటవీ శాఖ, ఇరిగేషన్, అగ్రికల్చర్, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, ఐటీడీఏ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ వంటి దాదాపు 10 నుండి 12 ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ, జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,79,000 (లక్షా డెబ్బై తొమ్మిది వేల) ఫోటోలను అప్‌లోడ్ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. జిల్లా అధికారులు తమ క్షేత్రస్థాయి సిబ్బందితో పూర్తి స్థాయిలో సమన్వయం చేసుకొని, నిర్దేశిత లక్ష్యాల ప్రకారం ఫోటోలను సేకరించి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి మరోసారి జిల్లాను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలనీ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్, నీతి ఆయోగ్ ప్రోగ్రాం అధికారి రాహుల్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**- భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (విజన్ ఆంధ్ర ) భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై శనివారం హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్, అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నా మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు ఆదిలాబాదు జిల్లాలో భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఈ సవరణలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, నాయబ్ తహసీల్దార్ కవిత, ధరణి కోఆర్డినేటర్ స్వాగత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## టిఫిన్ సెంటర్‌లో చట్నీ వివాదం యజమానిపై కత్తితో దాడి చేసిన వ్యక్తి

***పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన***

***కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు***



పేట్ బషీరాబాద్, మే 23 (విజన్ ఆంధ్ర); పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఉన్న కె పి ఎన్ ఫ్రెష్ ఎదురుగా జై భవాని టిఫిన్ సెంటర్ వద్ద జరిగిన చిన్న వివాదం ఘర్షణకు దారితీసి, కత్తితో దాడి వరకు వెళ్లిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రామేశ్వర్ శివాజీ సఖరే అనే వ్యక్తి నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్‌లో, గత నాలుగు సంవత్సరాలుగా పార్థమేశ్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. తేదీ 23.05.2026న ఉదయం సుమారు 09.30 గంటల సమయంలో షాప్‌లో ఒక కస్టమర్ టిఫిన్ తీసుకునేందుకు వచ్చాడు. ఈ క్రమంలో అదనపు చట్నీ విషయంలో పార్థమేశ్‌తో కస్టమర్‌కు వాగ్వాదం చోటుచేసుకుంది. మాటలతో మొదలైన గొడవ శారీరక దాడికి దారితీయగా, కస్టమర్ పార్థమేశ్‌పై చేయి చేసుకున్నాడు. వివాదాన్ని అదుపులోకి తెచ్చేందుకు షాప్ యజమాని ఇద్దరినీ సముదాయించి పరిస్థితిని సద్దుమణిగేలా ప్రయత్నించారు. అయితే ఆ వ్యక్తి అక్కడితో ఆగకుండా, పక్కనే ఉన్న ఉల్లిపాయలు, కూరగాయలు కోసే కత్తిని తీసుకుని పార్థమేశ్‌పై దాడికి యత్నించాడు. మధ్యలో యజమాని అడ్డుకునే ప్రయత్నం చేయగా, అతనిపైనా కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో దాడికి పాల్పడిన వ్యక్తిని గోషామహల్ హరీష్ గా గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై టిఫిన్ సెంటర్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# గాజులరామారంలో ఫుట్ పాత్ 'ఆక్రమణల'పై ఉక్కుపాదం!

***ఉషా ముళ్లపూడిరామ్‌కీ రోడ్డులో***

***మున్సిపల్ సిబ్బంది భారీ డ్రైవ్..***

***జేసీబీలతో ఆక్రమ నిర్మాణాల కూల్చివేత***




గాజులరామారం, మే 23: (విజన్ ఆంధ్ర); రహదారుల ఆక్రమణదారులు, ఫుట్‌పాత్ వ్యాపారులపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. గాజులరామారం పరిధిలోని ప్రధాన రహదారిపై శనివారం భారీ ఎత్తున ఆక్రమణల తొలగింపు డ్రైవ్ చేపట్టారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు.. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు స్వయంగా రంగంలోకి దిగి ఈ ముమ్మర రక్షణ చర్యలను పర్యవేక్షించారు.

**జేసీబీలతో రంగంలోకి..**

ఉషా ముళ్లపూడి ఆసుపత్రి రోడ్డు నుంచి రామ్‌కీ అపార్ట్‌మెంట్స్ వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అనధికారిక కట్టడాలపై అధికారులు నిఘా పెట్టారు. రహదారిని ఇరుకుగా మారుస్తూ ఏర్పాటు చేసిన తాత్కాలిక షాపులు, తోపుడు బండ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన తాత్కాలిక షెడ్లను మున్సిపల్ సిబ్బంది జేసీబీల సహాయంతో తొలగించారు.

**ట్రాఫిక్ కష్టాలు.. పాదచారుల ఇబ్బందులు**

"ఈ మార్గంలో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతోంది. దానికి తోడు ఇరువైపులా వెలిసిన ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యలు జఠిలమవుతున్నాయి. నడవడానికి ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో పాదచారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని రోడ్డుపై నడవాల్సి వస్తోంది. వరుస ప్రమాదాల నేపథ్యంలోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం అని మున్సిపల్ అధికారులు తెలిపారు.

**మళ్లీ ఆక్రమిస్తే జప్తు తప్పదు: డిప్యూటీ కమిషనర్ హెచ్చరిక**

ఆక్రమణల తొలగింపు అనంతరం డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు మాట్లాడుతూ రహదారులను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ప్రజా రవాణా వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా మళ్లీ రోడ్లపైకి వస్తే కేవలం హెచ్చరికలతో వదిలిపెట్టబోమని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి వ్యాపార సామగ్రిని పూర్తిగా జప్తు చేస్తామని స్పష్టం చేశారు.

నగర రవాణా వ్యవస్థ సజావుగా సాగడానికి, ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్క వ్యాపారి మున్సిపల్ నిబంధనలను పాటించాలని, నగర శ్రేయస్సు కోసం అధికారులకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ డ్రైవ్‌లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు, మున్సిపల్ రక్షణ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మచ్చబొల్లారంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ పర్యటన



అల్వాల్, మే 23, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ శనివారం ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇక్కడ కొనసాగుతున్న జనగణన సర్వే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. దీనిలో ఉత్పన్నమవుతున్న సమస్యలను సమీక్షించి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించి, జనగణన ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆయన, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డీసీ భోగీశ్వర్లు, ఏఈ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

**: ప్రేమ్ కుమార్**



మల్కాజిగిరి, మే 23, (విజన్ ఆంధ్ర): అన్ని కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పనే తన ధ్యేయమని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు.. శనివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీలో సుమారు 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వినతి మేరకు ఆయా కాలనీలలో రోడ్డు, డ్రైనేజీ,తదితర సౌకర్యాల కల్పనకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నానన్నారు. . డివిజన్ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వసంతపురి కాలనీ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, యోగేశ్వ రరావు, రవి, నాగరాజు, శివమణి, భానుప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు బాబు, సత్యనారా యణ, సంపత్ రావు, కిషోర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

**జాబ్ మేళాలో ఎంపికైన బాలబాలికలకు ఉద్యోగ ప్రతిపాదన లేఖలు అందజేసిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి**





మల్కాజిగిరి, మే23, (విజన్ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఈ వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన, క్రీడల శాఖ అలాగే పర్యాటక శాఖ వారం (ఈ నెల 18 నుండి 23 వ తేది వరకు) వారం ఘనంగా నిర్వహించారు. ఆరోవ రోజు శనివారం జిల్లా యువజన క్రీడల అధికారి & జిల్లా పర్యాటకం అధికారి (ఇంచార్జ్) ఐ.విజయ కుమారి నేతృత్వంలో 'ఉద్యోగ సాధన' కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన బాలబాలికలకు, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనూ చౌదరి ఐఏఎస్ చేతులు మీదుగా ఉద్యోగ ప్రతిపాదన లేఖలు అందజేశారు. అలాగే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యాటక బ్రాండింగ్ కిట్స్ ను జిల్లా కలెక్టర్ మను చౌదరి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి.విజేందర్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ జియో ఇండస్ట్రీస్ డి.వినయ్ కుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జి.ఝాన్సీ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- టాస్క్ ఫోర్స్ డిఎస్పి వెంకటేశ్వర్లు**



గద్వాల మే 23 (విజన్ ఆంధ్ర) : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని టాస్క్ ఫోర్స్ డిఎస్పి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లా పౌరసరఫరల శాఖ అధికారులతో కలిసి గద్వాల మండలం చెనుగోనుపల్లి, నది అగ్రహారం, వెంకంపేట, అనంతపురం, ఎర్రవల్లి మండలం కొండేరు, తిమ్మాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం పడే సూచనలు ఉన్నందున ఆరబెట్టిన ధాన్యం తేమ శాతంను పరిశీలించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సంబంధిత కేంద్రం ఇన్చార్జీలకు సూచించారు. అదేవిధంగా రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా ఓపిఎంఎస్ ను ఆన్లైన్లో త్వరగా ఎంటర్ చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని సంచులు కొరత లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో టాస్కోర్స్ సిఐ పండరి, ఎస్సై వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డీటీ ప్రశాంత్, తదితరులున్నారు.

# వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా.

నిర్మల్ జిల్లా,మే 23,(విజన్ ఆంధ్ర); జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం వివరాలను సమీక్షించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధాన్యం తరలింపునకు అనుగుణంగా లారీలను సమకూర్చుకోవాలన్నారు. తగినంత మంది హమాలీల ద్వారా తూకం, ధాన్యం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన వసతులు ఉండాలన్నారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియ పై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జన గణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

## - కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, మే 23 : ( విజన్ ఆంధ్ర) ప్రాధాన్యతతో కూడిన జన గణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జన గణనలో భాగంగా కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ శనివారం సాయంత్రం నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గౌతంనగర్, ఆర్య నగర్ టెలికాం కాలనీలలో హౌస్ లిస్టింగ్ నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలన జరిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు గుర్తింపు కార్డులు ధరించారా లేదా అన్నది గమనించారు. వారు జన గణన విధులు నిర్వర్తిస్తున్న తీరును పరిశీలించి, ఇప్పటివరకు హౌజ్ లిస్టింగ్ ఎంత శాతం పూర్తయ్యింది తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వీయ గణన చేసుకున్న వారికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జన గణన కోసం వెళ్లే సమయంలో క్యూ.ఆర్ కోడ్ తో జారీ చేయబడిన ఐ.డీ కార్డును తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తప్పిదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తగా జన గణన జరపాలని అన్నారు. జన గణనకు సంబంధించి ప్రగతిని తెలియజేస్తూ రోజువారీ నివేదికలు పంపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, సూపర్వైజర్లు హన్మాండ్లు, సాయిరాం, ఎన్యూమరేటర్లు భాగ్యలక్ష్మి, రాము తదితరులు ఉన్నారు

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన పీడీ



ముధోల్: 23మే:విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. శనివారం మండలంలోని విట్టోలి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో కొనసాగుతున్న ఇండ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలకు సిద్ధంగాచేసుకోవాలన్నారు. విడతల వారీగా అకౌంట్లలో డబ్బులను జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలని సూచించారు. ఈయన వెంట సర్పంచ్ రుచిత – దిగంబర్, డి ఈ దయానంద్, ఏఈ మనోజ్, పంచాయతీ కార్యదర్శి అనూష తోపాటు తదితరులున్నారు.

# జలధార కార్యక్రమాన్ని జిల్లాలో చక్కటి ప్రణాళికతో అమాలు చేస్తున్నాం

## - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప,మే 23 (విజన్ ఆంధ్ర) నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల భాగస్వాములతో జలాధార కార్యక్రమాల ప్రణాళికలతో మరింత ప్రధాన్యతతో పటిష్టంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం సాయంత్రం రాష్ట్ర సీఏడీఏ ప్రత్యేక కమిషనర్ ఆదేశాల మేరకు జలధారజలహారతి కార్యక్రమంపై రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషన్ కుమార్ అన్ని జిల్లాల కాలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, రాజంపేట సబ్ కలెక్టర్ & కేఎంసి కమీషనర్ హెచ్.ఎస్. భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.వైఎస్సార్ కడప జిల్లాలో "సాగు నీటి సంఘాల బాధ్యత"తో. "జలధార–జల హారతి" కార్యక్రమం కింద మండలాల వారీగా చెరువుల అభివృద్ధి, ప్రణాళికల రూపకల్పన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. జిల్లాలో మొత్తం 670 మైనర్ ఇరిగేషన్ (ఎంఐ) చెరువులు ఉండగా, ఆయా గ్రామాలు జలధార నిర్వహణ ప్రణాళిక పరిధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ మేరకు అన్ని మండలాల్లో జలధార పనులు 60% మేరకు గ్రౌండింగ్ చేపట్టి శరవేగంగా జరుగుతున్నాయన్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యుఎస్ డిడి మురళిధర్, ఆర్డబ్ల్యూఎస్, డ్వామా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సొంత తమ్ముడి భూమిపై అన్న దౌర్జన్యం

## న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితుడు



గజ్వేల్ మండలం, 23 మే 2026 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో అన్నదమ్ముల మధ్య భూవివాదం ముదిరింది. సొంత అన్నే తన భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తూ, పంటను నాశనం చేస్తున్నాడంటూ బాధితుడైన రైతు మద్ది భూపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుడు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అహ్మదిపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 574, 578, 579 లలో తనకు 6 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. తమ తల్లిదండ్రుల నుంచి తమ అన్నదమ్ములందరికీ సరిసమానంగా భూమి వాటాలు వచ్చాయని చెప్పారు. తన భూమికి ఆనుకొనే తన సొంత అన్న మద్ది రాజిరెడ్డి భూమి కూడా ఉందన్నారు. అయితే, గత కొంతకాలంగా అన్న రాజిరెడ్డి దౌర్జన్యంగా తన భూమిలోకి చొరబడుతున్నాడని భూపాల్ రెడ్డి ఆరోపించారు. తాను సాగు చేసుకుంటున్న పంటను చెడగొట్టడమే కాకుండా, పొలంలోని పైప్‌లైన్లను విరగ్గొట్టి తీవ్ర నష్టం కలిగిస్తున్నాడని, భూమిని అక్రమంగా లాక్కోవాలని చూస్తున్నాడని మండిపడ్డారు. ఈ దౌర్జన్యంపై గత ఐదు నెలల క్రితమే పోలీసులను ఆశ్రయించాను అని, వారు కేసు నమోదు చేసినప్పటికీ, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండానే కేసును క్లోజ్ చేశారన్నారు. గ్రామంలోని పెద్దమనుషులు వచ్చి రాజిరెడ్డికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆయన వినడం లేదన్నారు. నాపై, నా కుటుంబంపై నిరంతరం దౌర్జన్యానికి దిగుతున్నాడన్నారు. సొంత అన్న చేస్తున్న అన్యాయంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నానని, ప్రాణభయంతో బతుకుతున్నామని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కలెక్టర్, గజ్వేల్ ఆర్డీవో, గజ్వేల్ తహశీల్దార్, గ్రామ సర్పంచ్ తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. సమగ్ర విచారణ జరిపి, దౌర్జన్యానికి దిగుతున్న రాజిరెడ్డిపై చర్యలు తీసుకుని, తనకు మరియు తన కుటుంబానికి భూమి విషయంలో పూర్తి న్యాయం చేయాలని బాధితుడు అధికారులను వేడుకుంటున్నారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలి

## *శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి*



కడప,మే 23 (విజన్ ఆంధ్ర:) ప్రతి ఒక్కరూ ఆచారాల వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని,సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. త్వరలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, రాజంపేట సబ్ కలెక్టర్,కేఎంసి కమిషనర్ హెచ్.ఎస్.భావన, ఏఎస్పీ రామ్నాథ్ హెగ్డే, డిఆర్వో మల్లికార్జునుడు లతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులు, అన్ని మతాల మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మత సామరస్యానికి ప్రతీక అయిన కడప జిల్లాలో బక్రీద్ పండుగ ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అన్ని మతాలకు సంబంధించి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు.ఎలాంటి మతపరమైన, సున్నితమైన అంశాలను సూక్ష్మ దృష్టిలో చూడకుండా.అన్ని మతాల ప్రజలుసహనం, సంయమనంతో సంతోషంగా సాంప్రదాయాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగ ను నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం అతి వేగవంతంగా తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా స్ప్రెడ్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్న యువతను కూడా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే. అన్ని మతాల చెందిన యువకులకు బక్రీద్ పండుగ నిర్వహణ, సంప్రదాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.స్లాటర్ హౌస్ ల వద్ద శానిటేషన్,మంచినీటి సరఫరా చేయాలని,అలాగే అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవిన్యూ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మండలంలో కూడా పీఎస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి.సంబందిత పంచాయతీ,రెవెన్యూ, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ. బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యాత్మక స్లాటర్ హౌస్ ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్లాటర్ హౌస్ కు వెళ్లే జీవాలు తప్పక పశుసంవర్ధక శాఖ అధికారి ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగను ఇతరులకు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలో బక్రీద్ పండుగ నిర్వహణకు సంబంధించి ఎస్ఓపి ప్రకారం చేపట్టాల్సిన చర్యలు, విధి విధానాలను వివరిస్తూ.సంబంధిత జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హిదాయతుల్లా, ప్రాసిక్యూట్ అడ్మిన్ డీడీ, రెవిన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, పంచాయతీ శాఖ, ఫైర్ శాఖ అధికారులు జిల్లా అధికారులు,పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి భూములు అమ్మకం తో సంపద సృష్టించడమా?

## *- రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న సంపద సృష్టికర్త చంద్రబాబు*

## *- వైసిపి ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ ఎద్దేవా*

కమలాపురం,మే 23 (విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో సంపద సృష్టించడం అంటే దేవుడు భూములు అమ్మకానికి అనుమతులు ఇవ్వడమేనా అని వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీరును ఎద్దేవా చేశారు.కమలాపురంలో శుక్రవారం సాయంత్రం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఉన్న కమలాపురం నియోజకవర్గం లోని పుష్పగిరి మఠానికి చెందిన భూములను విక్రయానికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఇందుకు ప్రత్యక్ష నిదర్శన మన్నారు తాను రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయనని సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత సంపద సృష్టించడం కోసం దేవుడు భూములు అమ్మకానికి పెట్టడం హాస్యాస్పదంగా ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు నాయుడు కుటుంబానికి సంబంధించిన హెరిటేజ్ భూములను అమ్మి ఆ భూముల్లో వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు బదిలీ చేస్తే కొంతమేర సంపద సృష్టించిన వార వుతారన్నారు.తమ సొంత ఆస్తులను పక్కనపెట్టి దేవుడి ఆస్తులు అమ్మి సంపద సృష్టించినామని చంకలు గుద్దుకోవడం16సంవత్సరాల ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న ఒక చంద్రబాబుకే చెల్లునన్నారు.తాను ఒక గొప్ప ఆర్థిక మేధావినని తన విజనరీ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని తనకు ఓటు వేయకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని తన మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకున్న చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి పాలకులు చివరకు దేవుడి భూములను సైతం విక్రయించి పబ్బం గడుపుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు చాలా విచారకరమన్నారు అధికారం ఉందని అహంకారంగా ప్రవర్తిస్తూ దేవుడికి ద్రోహం చేస్తే కూటమి పాలకులు శంకరగిరి మాన్యాలు పట్టక తప్పవన్నారు.పుష్పగిరి మఠానికి చెందిన భూములు అన్యక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి అమ్మకానికి ఉత్తర్వులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి దేవుడి భూముల అమ్మకానికి ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేసి దేవుడి ఆస్తులను కాపాడాలని కోరారు

# అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన కమిటీ సభ్యులు..

## - సమావేశం వాయిదా

సిద్దిపేట, మే. 23 (విజన్ ఆంధ్ర ): జి . ఓ 252 నిబంధనల కారణంగా ప్రధాన పత్రికల్లో పనిచేస్తున్న మండల స్థాయి రిపోర్టర్లకు, నియోజకవర్గ కేంద్ర రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అయ్యే పరిస్థితి లేకుండా పోవడం.. ఆయా పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టు తీవ్రమైన ఆందోళనను వెలిబుచుతున్న నేపథ్యంలో వారికి న్యాయం చేయాలానే డిమాండ్ మేరకు శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన అక్రిడి టేషన్ కమిటీ సమావేశానికి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు బహిష్కరించారు.. దీంతో శనివారం రెండోవిడతన జరగాల్సిన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం వాయిదా పడింది. TUWJ (IJU) జిల్లా అధ్యక్షులు,, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కె. రంగాచార్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, కమిటీ సభ్యుడు పైడిపల్లి అరుణ్ కుమార్, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, కమిటీ సభ్యుడు కూతురు రాజి రెడ్డి, యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అధ్యక్షులు, కమిటీ సభ్యుడు ఐత శ్రీనివాస్, 143 యూనియన్ ప్రతినిధి కమిటీ సభ్యుడు మహిపాల్ రెడ్డి, కమిటీ సభ్యుడు వంశీ, పంగ రాజు,ఖలీమూర్ రహమాన్ ఫోటో, వీడియో జర్నలిస్టు ప్రతినిధులు కమిటీ సభ్యులు ముంజ గిరి, సతీష్ లు సమావేశాన్ని బహిష్కరించి గైర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డుల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన G. O 252 లో పొందుపరిచిన కొన్ని నిబంధనల వల్ల చాలా సంవత్సరాలుగా ప్రధాన పత్రికల్లో పనిచేస్తున్న మండలాల విలేకర్లకు, నియోజకవర్గ కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అయ్యే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు.ప్రతిమండలానికి పత్రికకు సంబంధించిన సర్కులేషన్ సరిఫికెట్లు సబ్మిట్ చేయాలానే నిబంధన వల్ల ప్రధాన పత్రికల్లో పనిచేస్తున్న మండలాల రిపోర్టర్ల కు అక్రిడిటేషన్ కార్డు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.నిబంధన వల్ల వెలుగు, నమస్తే తెలంగాణ, వార్త, మనతెలంగాణ, నవ తెలంగాణ, జనం సాక్షి, ఆంధ్ర ప్రభ, విజయక్రాంతి, ప్రజాతంత్ర, సూర్య, మెట్రో, ప్రజా జ్యోతి,తెలుగు ప్రభ మనం తదితర పత్రికలతో పాటు, పలు ఉర్దూ పత్రికలకు కార్డులుమంజూరు కావడం లేదని తెలిపారు. ఇది జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. చాలా ఏండ్లు గా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు కార్డులు రాకపోవడం వల్ల వారు మానసికంగా ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. అర్హులైన సీనియర్ జర్నలిస్టుల ఆ వేదనను రాష్ట్ర సమాచార కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి G. O 252 ను సవరించి అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా DPRO రవికుమార్ ద్వారా జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ అయిన హైమవతికి వినతి పత్రం సమర్పించారు.. నిబంధనలు సవరించి స్థానిక కేబుల్ ఎ ల్లో పనిచేస్తున్న క్రియాశీల జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు..ఫ్రీలాన్స్ జర్నలిస్టు లకు ఇచ్చే కార్డుల విషయంలో కూడా కొన్ని నిబంధనలు సవరించాలాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు..

# సాటాపూర్ పశువుల అంగడి నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్



నిజామాబాద్ మే 20 :( విజన్ ఆంధ్ర) బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, శాంతి భద్రతలు పరిరక్షించేందుకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐ.పి.ఎస్., సాతాపూర్ పశువుల సంత ను ఆకస్మికంగా సందర్శించి పశువుల క్రయ విక్రయాలను సాతాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు . నగర పరిధిలో ఏర్పాటు చేసిన వెటర్నరీ డాక్టర్ల చెకింగ్ పాయింట్‌ను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెటర్నరీ ఆఫీసర్ లు ఇస్తున్న సర్టిఫికేట్ ల గురించి అడిగితెలుసుకున్నారు మరియు పశువుల వాహనాలు తనకి చేసి వాహనాలలో తరలిస్తున్న వాటిని కూడా చెక్ చేసినారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పశువుల రవాణా, విక్రయాలు మరియు బలి కోసం తీసుకువస్తున్న జంతువులకు సంబంధించిన ఆరోగ్య ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా అనే అంశాలపై కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. వెటర్నరీ అధికారులు ప్రతి జంతువుకు వైద్య పరీక్షలు నిర్వహించి , ఆరోగ్య ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే అక్రమ రవాణా , అనారోగ్య పశువుల విక్రయాలు , నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెకింగ్ పాయింట్ల వద్ద పోలీసులు, వెటర్నరీ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని కమిషనర్ పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపి శ్రీనివాస్ , రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్ , జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రోహిత్ రెడ్డి , మండల వెటర్నరీ డాక్టర్ విట్టల్ డా ప్రమోద్ ఏడ్పల్లి, డా నరేందర్ నవీపేట్ డా సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వనపర్తి జిల్లాలో అకాల వర్షం...
# తడిసిన ధాన్యం బస్తాలు..

**- అవస్థలు పడుతున్న రైతులు**

**- ఆరు కాలం కష్టపడి పండించిన పంట నీటి పాలు**

**- కన్నీటి పర్వతమవుతున్న రైతులు**

వనపర్తి మే 23 (విజన్ ఆంధ్ర బ్యూరో): వనపర్తి జిల్లాలో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం, మొక్కజొన్న ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ఆరు కాలం కష్టపడి పండించిన పంట నీటి పాలు అయిందని రైతులు కన్నీటి పర్వతం అవుతున్నారు. సకాలంలో వరి ధాన్యం మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసినట్లయితే ఈ దుస్థితి ఏర్పడకుండేనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న నిర్వాహకులు ధాన్యాన్ని వేగవంతంగా తూకాలు చేయాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలిస్తున్న నిర్వాహకులు పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన కొనుగోలు కేంద్రాల్లో ఉన్న నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల రైతుము నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకులు హమాలీల కొరత ఉందని ఒకవైపు పేర్కొంటూ మరోవైపు వాహనాల కొరత ఉందని సాకులు చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు



# కేంద్ర ప్రభుత్వం ఎన్నికల పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సమంజసం కాదు !!!

## పెంచిన, పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి!!!



బిఎస్పి నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్. నిర్మల్ :మే 23:విజన్ ఆంధ్ర.: పెట్రోలు,డీజిల్ ధరలను పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం మోపడం సమంజసం కాదని బిఎస్పి నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ విమర్శించారు,నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ మీడియాతో మాట్లాడుతూ... పెంచిన ఇంధన,పెట్రోలు,డిజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు,అలాగే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించేలా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు,దేశంలో సరిపడా చెమురు నిలువలు ఉన్నాయని చెబుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు పూర్తి కాగానే ధరలు పెంచడం ప్రజలను వంచిడమే అని ఆయన ఆరోపించారు, ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటిస్తున్న పొదుపు చర్యల వెనుక కూడా ధరల పెంపు ఉద్దేశమే ఉందని ఆయన అన్నారు,ఇప్పటికే వంట గ్యాస్ ధరలు,కమర్షియల్ ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలు చిన్న హోటల్లు,టిఫిన్ సెంటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగన్ మోహన్ అన్నారు,ఇప్పుడు చమురు ధరలు పెరగడంతో రవాణా వ్యయం పెరిగే ప్రమాదం ఉందని అన్నారు,దీని వలన నిత్య అవసర వస్తువుల పైన కూడా ప్రబావం పడుతుందని అని అన్నారు,రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన సూచించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ప్రజల మద్దతుతో బిఎస్పి ఆధ్వర్యంలో ఆందోళనలు,పోరాటాలు చేపడుతామని జగన్ మోహన్ హెచ్చరించారు. ఈ సమావేషంలో జోసఫ్ గంగారాం,లక్ష్మీ యాదవ్, పడిగేల రాజేష్,చాకటి ఆనంద్ పాల్గొన్నారు.

# "పాల్వంచ పట్టణంలో వీఓఏల నిరవధిక సమ్మె

**తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐకేపీ వీఓఏల జేఏసీ ఆధ్వర్యంలో వీఓఏలు నిరవధిక సమ్మెకు దిగారు.**




పాల్వంచ ప్రతినిధి మే 23(విజన్ ఆంధ్ర) తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐకేపీ వీఓఏల జేఏసీ ఆధ్వర్యంలో వీఓఏలు నిరవధిక సమ్మెకు దిగారు. శనివారం పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వీఓఏలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గ్రామాల్లో పని అంతా మాతోనే చేయించుకుంటారు.. కానీ మా బతుకుల గురించి మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అంటూ వీఓఏలు మండిపడ్డారు. 'క్వార్టర్ కొంటే క్రాప్ సాగు పై మెళకువలు ఫ్రీ?'.. వైన్ షాప్ ముందు వెలసిన ఫ్లెక్సీదమహిళా సంఘాల బలోపేతం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వరకు ప్రతి పనిలో ముందుండే తమకు కనీస గౌరవం కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ కనీస వేతనం కూడా అందక కుటుంబాలను పోషించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. వెంటనే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనురాధ, కార్యదర్శి రమేష్, జ్యోతి, సుమలత, సుజాత, మీనా, కల్పన, మౌనిక కుమారి, తార, అనూష, శైలజ, రమణ, కృష్ణవేణి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు."

# రైతులు ఆందోళన చెందవద్దు..
# వరి ధాన్యాన్ని తక్షణమే తరలిస్తాం..

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 23 (విజన్ ఆంధ్ర) : రైతుల నుంచి కొనుగోలు చేసిన వరిని తక్షణమే గోదాములకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఆకస్మిక వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చిట్యాల మార్కెట్ యార్డ్‌లోని వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు కు పలు కీలక సూచనలు చేశారు. కొనుగోలు చేసిన వరిని వెంటనే పక్కనే ఉన్న గోదాముకు తరలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గోదాముల కొరత ఉన్నందున మార్కెట్ యార్డ్ లోని షెడ్ నెంబర్ 1 ను గోదాంగా మార్చుటకు రెండు రోజుల క్రితమే పది లక్షల రూపాయలు మంజూరు చేసినట్టుగా కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటికే ఆ గోదాములో నిల్వ ఉంచిన మొక్కజొన్నను తరలించి, వరి నిల్వకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన వరిని తక్షణమే గోదాములకు తరలించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరి తరలింపు పనులు వేగవంతం చేయడానికి అదనపు కార్మికులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాల నుంచి రైతుల ధాన్యాన్ని రక్షించేందుకు తగినంత టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భక్తుల మనోభావాలతో రాజకీయాలా..?!

**- న్యూశాయంపేట హనుమాన్ విగ్రహం కూల్చివేతపై సమాధానం చెప్పాలి**

**- ఆరు గ్యారెంటీలపై ఎక్కడైనా చర్చకు సిద్ధం**

**- 'కుడా' మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి**



వరంగల్ జిల్లా ప్రతినిధి మే23(విజన్ ఆంధ్ర); వరంగల్ నగరంలో కాంగ్రెస్ నాయకులు భక్తుల మనోభావాలతో చౌకబారు రాజకీయాలు చేయడం మానుకోవాలి. న్యూశాయంపేటలో హిందూ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించిన హనుమాన్ విగ్రహాన్ని ఏ అధికారంతో కూల్చివేశారో కాంగ్రెస్ ప్రభుత్వం, ఇక్కడి స్థానిక ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలి" అని 'కుడా' మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ భేటీలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, న్యూశాయంపేట ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల భావోద్వేగాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సదరు వివాదాస్పద భూమి స్పష్టంగా భక్తాంజనేయ దేవాలయానిదేనని మర్రి యాదవ్ రెడ్డి ఆధారాలతో సహా పేర్కొన్నారు.

**విగ్రహం కూల్చివేత వెనుక భారీ కుట్ర..**

స్థానిక ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమిష్టిగా సహకారం కోరిన తర్వాతే న్యూశాయంపేటలో భక్తుల కోరిక మేరకు ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారని, అలాంటప్పుడు ఆ విగ్రహాన్ని అర్థాంతరంగా కూల్చివేయడం వెనుక అధికార పార్టీ కుట్ర దాగి ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని యాదవ్ రెడ్డి ఆరోపించారు. నాలుగు సార్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల తీర్పుతో ఎమ్మెల్యేగా గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్‌పై కాంగ్రెస్ నేతలు నిరాధారమైన, వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. వినయ్ భాస్కర్ పరమ భక్తిపరుడని, గత పదేళ్లలో అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. స్థానిక భక్తుల విన్నపం మేరకే ఆయన గుడి వద్దకు వెళ్లారని, భక్తుల గొంతుకగా మారి అసలు విగ్రహాన్ని ఎందుకు కూల్చారనే పశ్చాత్తాప ప్రశ్నను మాత్రమే లేవనెత్తారన్నారు.

**హైడ్రా ముసుగులో నీటికుంటల పూడ్చివేత!**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నగరాల అభివృద్ధిని పూర్తిగా పక్కనబెట్టి, కేవలం రాజకీయ విమర్శలతోనే కాలక్షేపం చేస్తోందని మర్రి యాదవ్ రెడ్డి ధ్వజమెత్తారు. నగరంలో 'హైడ్రా' పేరుతో పెద్ద పెద్ద మాట్లాడే కాంగ్రెస్ నేతలు.. న్యూశాయంపేట పరిధిలోని సహజ సిద్ధమైన నీటి కుంటలను ఎందుకు పూడుస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వరంగల్ నగరంలో భద్రకాళి చెరువు బుండ్ ఆధునికీకరణ, నయీంనగర్ నాలా పనులు వంటి ఎన్నో చారిత్రాత్మక రక్షణ పనులు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని స్పష్టం చేశారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా ప్రజాసేవపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. పదేపదే వినయ్ భాస్కర్‌పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్ శ్రేణులు ఊరుకోబోవని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల అమలుపై తాము ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే సమయంలో భద్రకాళి చెరువులో జరిగిన మట్టి తరలింపు అక్రమాలపై, అందులోని అవినీతిపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**గుడికి శాశ్వత భవనం నిర్మించాలి: మాజీ కార్పొరేటర్లు**

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు మాట్లాడుతూ.. న్యూశాయంపేట భక్తాంజనేయ ఆలయ పరిసరాల్లో స్థానిక హిందూ భక్తులంతా చందాలు వేసుకుని విగ్రహాన్ని ప్రతిష్టిస్తే, దాన్ని కూల్చివేసి భక్తులపైనే అక్రమంగా కేసులు పెట్టడం, ఆ స్థలానికి కంచె వేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ఈ గుడి కమిటీలో అన్ని పార్టీల వారూ సభ్యులుగా ఉన్నారని, గుడి స్థలం విషయమై కాంగ్రెస్ పార్టీ అనవసరంగా రాజకీయ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు ఆపి, హనుమాన్ గుడికి శాశ్వత భవనం నిర్మించేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. వినయ్ భాస్కర్ ఎల్లప్పుడూ ప్రజల మనిషి అని, ఆయనపై చిల్లర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దాస్యం విజయ్ భాస్కర్, సంకు నర్సింగరావు, జోరిక రమేష్, సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్, ఉడతల సారంగపాణి, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




శేరిలింగంపల్లి.మే 23:( విజన్ ఆంధ్ర) : రూ.5 కోట్ల 85 లక్షల రూపాయలతో నల్లగండ్ల హుడా కాలనీ లో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం నల్లగండ్ల హుడా కాలనీ లో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, బీటీ , సీసీ రోడ్ల పనులకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మార్కెట్ విలువ పెంపు, భూభారతి, హౌసింగ్, హీట్ వేవ్స్ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష





వరంగల్ జిల్లా ప్రతినిధి మే23(విజన్ ఆంధ్ర); జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూములు మార్కెట్ విలువ పెంపు, భూభారతి దరఖాస్తులు, హౌసింగ్, హీట్ వేవ్స్ అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.జిల్లాలో భూముల మార్కెట్ విలువ పెంపు ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. సంబంధిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. హౌసింగ్ అంశంపై మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో హీట్ వేవ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తాగునీటి సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సేవలు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృశ్య పశుపక్షాదులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రజలకు అవేర్నెస్ కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం రోజున నిర్వహించే జిల్లా స్థాయి ,డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కు వచ్చే ప్రజలకు అధిక ఉష్ణోగ్రత నమోదు దృశ్య గ్రీన్ షేడ్ ఏర్పాటుచేసి దరఖాస్తుదారులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డిఆర్ఓ విజయలక్ష్మి, , జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, ఈ-సూపరింటెండెంట్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సబ్ రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు, జీడబ్ల్యూఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా కుర్మే మహేందర్



బోథ్, మే 23, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తూ రాష్ట్రం లోని అన్ని కమిటీలు వేస్తున్న సందర్భంగా శుక్ర వారం ప్రకటించిన రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ లో మా చిన్ననాటి మిత్రుడు లికుర్మే మహేందర్‌లి ను తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించిన శుభసాందర్భంగా మిత్రులు మేరుగు భోజన్న,బారే నాగేందర్,అప్పాల శ్రీనివాస్ రెడ్డి,సిరిపురం చందు,బీరం చంద్రమోహన్, లాడి గిరీష్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## . వ్యవసాయ పరిశోధన స్థానం లో విత్తన వారోత్సవాలను ప్రారంభించిన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (విజన్ ఆంధ్ర) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ఈ నేల 23 నుండి 30 వ తేదీ వరకు నిర్వహిస్తున్న విత్తన వారోత్సవాలను వ్యవసాయ పరిశోధన స్థానం, ఆదిలాబాద్ లో డా. వై. ప్రవీణ్ కుమార్, అసోసియేట్ డిన్, వ్యవసాయ కళాశాల ఆదిలాబాద్, డా. యన్. రామ గోపాల వర్మ, ప్రోగ్రామ్ కొఆర్డినెటర్, కె. వి. కె. ఆదిలాబాద్ మరియు డా. యం. రాజేందర్ రెడ్డి (శాస్త్రవేత్త), ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సోయాచిక్కుడులో రకాల ఎంపిక మరియు అధిక దిగుబడికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిద గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు. సోయాచిక్కుడు పంటలో ఉత్పత్తి చేసిన యం.ఏ.సి.ఎస్. 1460 రకం ఫౌండేషన్ విత్తనం విక్రయించడానికి అందుబాటులో ఉంచడం జరిగింది.

# తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ కు సాంగ్వి సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు అత్మియ సన్మానం



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా సాత్నల మండలం సాంగ్వి సర్పంచ్ అత్రం నగేష్ తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా గోడం గణేష్ కి మరియు రాష్ట్ర కమిటీ సబ్బిలు వేట్టి మనోజ్ కి గ్రామ పటేల్ మరియు గ్రామ ప్రజలు సన్మానం చేసారు ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతు అదివాసి హక్కుల కోసం సంస్కృతి సాంప్రదాయలు కాపాడుకోవాడాని తుడందేబ్బ నిరంతరం సాయశక్తుల పని చేస్తుంది మన సంస్కృతి చాల గోప్పది దినికి ముందు తరలకు అందిచడం మన అందరి బాధ్యత గ్రామ యువత మేలకోని ప్రతీ విషయం సున్నితంగా అలిచించి నుతన సర్పంచ్ గేలచిన నవ యువకులు నగేష్ తో సమన్వయం చేసి గ్రామ అభివృద్ధి చేసే బాద్యతా మి పై ఉంది అన్నారు అదిలాబాద్ జిల్లా లో అదివాసి యువత ఉన్నత చదువు వైపు వేలాళి ఎన్ని కష్ట నష్టాలు వచ్చన చదువు అపుకోవద్దు ప్రభుత్వం మనకు అందిస్తున్న వివిధ విద్యబోదన సదివినియేగం చేసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ పటేల్ ఏర్మ విఠల్, గ్రామ పెద్దలు ఉయిక రమేష్, లాల్ షావ్, మెస్రం లక్ష్మణ్, ఏర్మ చిత్రు, వేదమ కేశవ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర



# 'భాగ్యరెడ్డి వర్మ' స్మారక జీవిత సాఫల్య పురస్కారం 'పి.ఎస్. అనంత్ రాజ్' కు ప్రధానం

హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : సమానత్వ యోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, దళిత ఉద్యమంలో మార్గదర్శకుడు, మహిళా విముక్తి కోసం కృషి చేసిన మహనీయుడు "మాదరి భాగ్యరెడ్డి వర్మ" 138 వ జయంతోత్సవం కార్యక్రమం వైభవోపేతంగా, కన్నుల పండుగ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం రవీంద్రభారతి, మెయిన్ హాల్, సైఫాబాద్, హైదరాబాద్ లో షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ, భాషా సాంస్కృతిక శాఖ, ఆది – హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భాగ్యరెడ్డి వర్మ జయంతోత్సవం కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రముఖ పాత్రికేయుడు , విశ్లేషకుడు పాశం యాదగిరి, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ సి. శ్రీధర్ కమీషనర్ హాజరై మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ గొప్ప వక్త అని , 1906–1931 మధ్య 3348 ప్రసంగాలు ఇచ్చారని, ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషకృషి చేశారన్నారు. ఆయన దూరదృష్టి ముందు చూపుతో 1925లో చాదర్‌ఘాట్‌లో రహదారికి భాగ్యరెడ్డి వర్మ రోడ్ అని పేరు, భూమిని సంపాదించి, ఆది హిందూ భవన్‌ను నిర్మించగలిగారన్నారు, ఇది నేటికీ బాలికా విద్యార్థులకు విద్యను అందిస్తోందని తెలిపారు. భాగ్య రెడ్డి వర్మ 51 సంవత్సరాల చిన్న వయసులోనే కన్నుమూశారు, అది ప్రజలందరికీ తీరని లోటని తెలిపారు. ఆ తర్వాత, ఆయన కుమారుడు పద్మశ్రీ ఎం.బి. గౌతమ్ ఆ బాధ్యతను స్వీకరించి, జూలై 2010లో తన మరణం వరకు తన తండ్రి పూర్తి చేయని పనిని కొనసాగించడానికి కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం భాగ్య రెడ్డి వర్మ మనవడు మాదరి. అజయ్ గౌతమ్, అతని భార్య శ్రీలత గౌతమ్ తమ తాతగారి



ఆశయాలను, లక్ష్యాలను నెరవేరుస్తూ వస్తున్నారు 'ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ' ను ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారం– 2026 ను ప్రముఖ సంఘ సేవకుడు పి.ఎస్. అనంత్ రాజ్ దంపతులకు అతిథులు అందజేశి ఘనంగా ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. వందన సమర్పణ మాదరి అజయ్ గౌతమ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. రాహుల్ అమోలక్ శాస్త్రి అధ్యక్షులు, ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్, రాల్ అమోలక్ శాస్త్రి అధ్యక్షుడు, డి. బాలనరసింహ ఉపాధ్యక్షుడు, మాదరి అజయ్ గౌతమ్ కార్యదర్శి, సి. బాల నరసింహ కార్యనిర్వాహక అధ్యక్షుడు, బి. సత్యనారాయణ రావు ఉపాధ్యక్షుడు, మాదరి శ్రీలత గౌతమ్ సహాయ కార్యదర్శి, బి.ఎస్. జ్ఞాన ప్రకాష్ మేనేజింగ్ ట్రస్టీ, రేణుక కోశాధికారి, డాక్టర్. కె.ఆర్. ఘనశ్యామ్ సంయుక్త కార్యదర్శి, సలహాదారు జ్ఞానేశ్వర్ ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించిన 'వెరైటీ ఆర్ట్ ఫాం' ప్రదర్శనలు

హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ప్రతిష్టాత్మకమైన రవీంద్రభారతి "పాల్కురికి సోమన్న మూల" వేదికపై కొనసాగుతున్న కళారూపాల "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవం కళాభిమానులను ఆకర్షిస్తోంది, ఆకట్టుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కళా మహోత్సవంలో శుక్రవారంనాడు వెరైటీ ఆర్ట్ ఫాం ప్రదర్శనలలో భాగంగా జాతీయస్థాయిలో వివిధ టీవీ చానెళ్ళలో వివిధ రాష్ట్రాలలో అనేక ప్రదర్శనలు ఇచ్చిన "ఫైర్ రవి" చే ఫైర్ మ్యాజిక్ ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం అంతరించి పోతున్న కళారూపానికి జీవం పోస్తూ తెలుగు విశ్వవిద్యాలయం నుండి కత్తి సాము కర్ర సాములో పీహెచ్‌డీ అవార్డ్ గ్రహీత, కళ్ళకు గంతలు కట్టుకొని కొబ్బరికాయ పగలగొడుతూ ప్రదర్శించిన డాక్టర్. ఆకుల శ్రీధర్ కత్తిసాము, కర్రసాము కళారూపానికి మెరుగులద్ది ఆత్మరక్షణకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దిన ఆకుల శ్రీధర్ ప్రదర్శనఅందరినీ రంజింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్. ఏనుగు నర్సింహా రెడ్డి కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ





సిబ్బంది నర్సింలు, డాక్టర్ విజయ్ కుమార్, ముచ్చర్ల దినకర్, పల్లె నరసింహ, వీరారెడ్డి, ఎ. రవి కుమార్, శివ కుమార్ ఇతరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చక్కని పాటలు పాడుతూ , వ్యాఖ్యానాన్ని విద్యానందాచారి అందించారుచారు.

# ఇందిరా మహిళా శక్తి భవన పనులను త్వరగా పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 23 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా కేంద్రంలో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో కలిసి శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపూర్‌లో రూ. 7. 50 కోట్ల (రూ. 5 కోట్లు ఇప్పటికే మంజూరు కాగా, అదనంగా మరో రూ. 2. 50 కోట్ల) వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ భవన నిర్మాణానికి సంబంధించిన ఇంజినీరింగ్ మ్యాప్‌ను పరిశీలించి, జరుగుతున్న నిర్మాణ పనులను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనం వద్ద నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్మించాలని, అలాగే కాంపౌండ్ వాల్



మరియు ఎలివేషన్ పనులను ఆకర్షణీయంగా, నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. భవన నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న వారికి ఇంటి స్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి హామీ ఇచ్చారు. అలాగే భవన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఈ ఈ విజయ్ మోహన్, డి ఈ లక్ష్మి నారాయణ, ఏ ఈ భాస్కర్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి పొందాలి

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 23 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని,



యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా మే 1వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వనపర్తి జిల్లా నుంచి జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన 17 మందికి ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతకు కలెక్టర్, ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా, యువజన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కలెక్టర్ మరియు ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు ఎంతో అవసరమని, ఫిట్‌నెస్‌ను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా మార్చుకోవాలని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటకశాఖ కు సంబంధించిన బ్రాండింగ్ కిట్లను కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'బిజెఎంసి' తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా 'రాకేష్ కుమార్ పుప్పాల' ఎన్నిక

హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : సాధికారత కలిగిన దేశాన్ని నిర్మించడం అనే ఉన్నత లక్ష్యంతో పనిచేస్తూ, కార్మికులు, ఉద్యోగ సమాజం యొక్క సంక్షేమం, రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రఖ్యాత "భారతీయ జనతా మజ్దూర్ సెల్" (బిజెఎంసి) తమ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సామాజిక కార్యకర్త, కార్మిక నాయకుడు, సేవా తాత్తపారుడు 'రాకేష్ కుమార్ పుప్పాల' ను నియమించింది. నగరంలోని 'బహార్ కేఫ్ రెస్టారెంట్', మదీనాగూడా , హైదరాబాద్ వేదికగా ఏర్పాటు చేసిన ఈ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా "భారతీయ జనతా మజ్దూర్ సెల్" (బిజెఎంసి) జాతీయ అధ్యక్షుడు అర్నాబ్ ఛటర్జీ, అర్మాన్ గంగూలీ ఉపాధ్యక్షుడు, ఎన్. ప్రశాంత్ కుమార్ జాతీయ కార్యదర్శి హాజరై , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు స్వీకరించిన 'రాకేష్ కుమార్ పుప్పాల' కు నియామక పత్రం అందజేసి హృదయపూర్వకంగా గౌరవించి, సత్కరించి తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన అధ్యక్ష పదవి స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ,1926 కార్మిక సంఘాల చట్టం కింద నమోదైన, భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి అనుబంధంగా ఉన్న భారతీయ జనతా మజ్దూర్ సెల్ (బిజెఎంసి), కార్మికులు, ఉద్యోగ సమాజం యొక్క సంక్షేమం, సాధికారత, రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను



పరిరక్షించడం, సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడం, బాధ్యతాయుతమైన, సాధికారత కలిగిన దేశాన్ని నిర్మించడం అనే తమ లక్ష్యాన్ని ఈ సంస్థ బిజెఎంసి ద్వారా మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతునామని తెలిపారు. అతిథులు ప్రసంగిస్తూ, రాకేష్ కుమార్ పుప్పాల పెద్దల సేవలను, త్యాగాల గురించి తెలుపుతూ, ఆయన తండ్రి, రాజేందర్ , ఆర్ఎస్ఎస్‌లో చురుకుగా సేవలందించి, ఎమర్జెన్సీ కాలంలో సమాజం అలాగే దేశం పట్ల అచంచలమైన నిబద్ధతతో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. అదేవిధంగా, రాకేష్ కుమార్ మామ శివరాజ్ కూడా క్రమశిక్షణ, అంకితభావం, సామాజిక బాధ్యతతో ప్రజలకు విలువైన సేవలు అందించారని తెలిపారు. సమర్థవంతుడైన రాకేష్ కుమార్ పూప్పాల ఈ పదవికి అర్హుడని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ముఖ్యమైన బాధ్యత స్వీకరించిన రాకేష్ కుమార్ పుప్పాల, ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి, బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తనకు అప్పగించినందుకు జాతీయ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ నాయకుల మార్గదర్శకత్వంలో కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం, హక్కులు, అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తూ, తెలంగాణ వ్యాప్తంగా సంస్థను విస్తరించి, బలోపేతం చేయడానికి తాను కట్టుబడి ఉన్నానని రాకేష్ కుమార్ పుప్పాల తెలియజేశారు. తన పెద్దల విలువలు, దేశభక్తి, సేవా స్ఫూర్తి నుండి ప్రేరణ పొంది, తెలంగాణ వ్యాప్తంగా ప్రజా సంక్షేమం, సంస్థాగత అభివృద్ధి కోసం తాను నిజాయితీ, నిబద్ధత, పట్టుదలతో పనిచేయడం కొనసాగిస్తానని రాకేష్ కుమార్ పుప్పాల పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర కమిటీ సభ్యులు, బీజేఎంసీ నాయకులు, మద్దతుదారులు, శ్రేయోభిలాషులు అందిస్తున్న నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, మద్దతుకు ధన్యవాదాలు తెలుపుతూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రాకేష్ కుమార్ ధన్యవాదాలు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**- సీసీ కెమెరాల వలన కేసుల పరిష్కారం సులువు అవుతుంది**

**- ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి.మే 23:( విజన్ ఆంధ్ర) : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కాలనీ లో రూ. 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 102 సీసీ కెమెరాల ను సీపీ రమేష్ రెడ్డి డీసీపీ రితీరాజ్ అడిషనల్ డీసీపీ సుదర్శన్ ఏసీపీ రవి కిరణ్ రెడ్డి జ× శివ ప్రసాద్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మయూరి నగర్ కాలనీ వాసులు నా విజ్ఞప్తి మేరకు కాలనీ లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ వాసులు ముందుకు రావడం చాలా సంతోషకరమైన రోజు అని, ఈ రోజు 102 సీసీ కెమెరాల ను ప్రారంభించుకోవడం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన కాలనీ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని, ప్రతి ఒక్కరికి, ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచారు అని , కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని , కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అని , సీసీ కెమెరా ల ఏర్పాటు కు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయం అని, కాలనీ ప్రధాన కూడళ్లలో, పార్క్ లలో,





బ్లాక్ స్పాట్ లలో అవసరమున్న ప్రతి చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ,శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని ,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని, నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయి అని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని , సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగినది అని మహిళల,ప్రజల రక్షణకు,దొంగతనాలు ల్అరికట్టడానికి సి.సి.కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,24 గంటల పాటు నిరంతరం పనిచేసే నిఘా నేత్రలను ప్రతి కాలనీ, బస్తీలో ఏర్పాటు చేసుకోవాలి అని ,.. ప్రతి కాలనీలో,బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగతనాలు,నేరాలు జరిగినపుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో మరియు కీలక సమయం లో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడుతాయి అని అన్ని కాలనీల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు మియాపూర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి ..

**- కాంగ్రెస్ లో పదవులే ముఖ్యం.. ప్రజా సమస్యలు కాదు..**

**- కేంద్రం నుంచి నిధులు నిండుగా వస్తున్నాయి.. రాష్ట్రం నుంచి సున్నా..**

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..**

నిజామాబాద్ మే23:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికినిధులుఇప్పించండి...లేదా రాజీనామా చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఒక్క రూపాయి నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. జిల్లాపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ప్రజలను మభ్యపెడుతూ ముందుకు సాగుతుందన్నారు. వైఎస్ఆర్, డీఎస్ మాదిరిగా.. రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ జోడీ లక్కీ అంటున్నారు కానీ..కేవలం జేబులు నింపడానికి జోడీ కలిసిందన్నారు. అర్బన్ విషయంలో అనేక సార్లు మంత్రులను, అధికారులను కలిసి వినతులు అందించినా..లాభం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ



పెద్దలు జిల్లాలో అనేక మంది ఉన్నా..నిధులు తేవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ కు వోఆర్ఆర్ మంజూరు చేశారు కానీ నిజామాబాద్ పై చిన్నచూపు ఎందుకని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి ఓఆర్ఆర్ తీసుకొస్తానంటూ ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం కాంగ్రెస్దే.. పిసిసి ప్రెసిడెంట్ జిల్లా వాసి, ఇద్దరు ప్రభుత్వ సలహాదారులు, చైర్మన్లు ఉన్నారు..రూరల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కు చెందిన వ్యక్తే అయినా ... నగరానికి రింగురోడ్డు తేలేకపోయారని విమర్శించారు. సీఎం వైయస్సార్ సమయంలోనే జిల్లాకు 52 కిలోమీటర్ల ఓఆర్ఆర్ ప్రణాళిక సిద్ధమైందన్నారు. ఏళ్లు గడుస్తున్న పూర్తి కావడం లేదు అన్నారు. కేవలం 11 కిలోమీటర్ల బైపాస్ రోడ్డును 12 ఏళ్లుగా పూర్తి చేయకుండా నత్తనడకన నడిపిస్తున్నారని విమర్శించారు. అలాగే ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కు ఆయా అభివృద్ధి పనుల కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ 5,620 కోట్లు నిధులు వచ్చాయన్నారు. కానీ నిజామాబాద్ కు మాత్రం విస్మరించారన్నారు. నిజామాబాద్ అర్బన్ లో 30 ఏళ్లుగా మాస్టర్ ప్లాన్ అటకెక్కిందని, క్రీడా స్టేడియం నిర్మిస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మాధవ నగర్ బ్రిడ్జి, అర్సపల్లి బ్రిడ్జి స్థల సేకరణ అసంపూర్తిగా మిగిలిపోయాయని చెప్పారు. కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని తెలిపారు. ముఖ్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇస్తామని చెప్పిఇప్పటి వరకు ఉలుకూ పలుకు లేదన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు నిండుగా వస్తున్నా...రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలాగే కొనసాగితే బిజెపి పోరాటం ఉధృతం చేస్తుందన్నారు. వచ్చే వారంలో సీఎంని కలుస్తానని, స్పందించకపోతే తమ సత్తా చాటుతామన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీనారాయణ, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు న్యాలం సునీత రాజు, మఠం పవన్, చింతకాయల రాజేందర్, కల్పే చిరంజీవి, జగదీష్ కులకర్ణి, పసునూరి రాము మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు

గండిపేట మే 23 (విజన్ ఆంధ్ర) : జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణరెడ్డి ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి జిల్లా ప్రజలు వేసవి ఎండల నుండి రక్షించుకొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా వుంది కావున ఉదయం 10 గంటలు దాటిందంటే సూర్యుడు భగభగ మండిపోతున్నాడు. ఈ వేడి మరియు వడగాలుల నుండి రక్షించుకోకుండా ఏమాత్రం అలసత్వం వహించిన ఆసుపత్రి పాలు కావడం లేదా ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎండ వేడి నుండి వడగాలుల నుండి రక్షించుకొనుటకు జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ మహిళలు జాగ్రత్తగా ఉండాలి. ఎండ తీవ్రత మరియు వడగాలులు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరు వడగాలుల నుండి ఎండ వేడిమి నుండి రక్షించుకోవడం, తగు జాగ్రత్తలు పాటిస్తూ తమను తాము రక్షించుకోవడం అత్యంత అవసరం. ప్రతిరోజు క్రమం తప్పకుండా ఎక్కువ నీరు తాగాలి. రోజుకు కనీసం నాలుగు నుంచి ఐదు లీటర్ల నీరు తాగాలి నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి . లేత వర్ణము తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలి మితంగా భోజనం చేయాలి ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలి ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలి బయట తిరిగి వచ్చిన వెంటనే కొద్దిసేపు నీడలో కూర్చోవాలి. దీంతో శరీరం చల్లబడడంతో పాటు శరీరంలోని అవయవాలు కూడా చల్లబడుతాయి. ఎండలో తిరిగిన వారు కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు నీడలో సేద తీరిన తర్వాత స్వచ్ఛమైన నీరు తాగాలి. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. సూర్య రష్మి ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకపోవడం మంచిది. ఒకవేళ వెళ్లాల్సి వస్తే టోపీ, స్కార్ఫ్ వంటివి వాడాలి. వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లినప్పుడు వెంట త్రాగునీటి వాటర్



బాటిల్ తీసుకొని వెళ్ళాలి.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ వేడిమి ఎక్కువగా ఉంటుంది కాబట్టి బయటకు వెళ్లకపోవడమే మంచిది.రోడ్లమీద లభించే చల్లని రంగు పానీయాలు తాగరాదు.మాంసాహారం తగ్గించాలి మద్యం సేవించరాదు. నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులు ధరించరాదు. వడదెబ్బ కు గురి అయిన వ్యక్తికి చేయాల్సిన ప్రథమ చికిత్స. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి. . చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలి.. ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచాలి ఉప్పు కలిపిన మజ్జిగ కానీ లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం కానీ త్రాగించాలి. . వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదు. వీలైనంత త్వరగా దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.